జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

నిజామాబాద్ | శుక్రవారం 15 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 103 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## సా..గుతున్న మరమ్మతులు

మోర్తాడ్

వర్షాకాలం సమీపిస్తున్నది.. ఈసారి రుతుపవనాలు వస్తాయని వాతావరణ శాఖ చెబుతున్నది.. ఈ తరుణంలో వరద కాలువ ద్వారా నీటి విడుదలపై సందేహాలు నెలకొన్నాయి. గతేడాది భారీ వర్షాల కారణంగా మోర్తాడ్ మండలం గాండ్లపేట్ సమీపంలోని అక్విడెక్ట్ పక్కన వరద కాలువకు గండి పడింది. దాన్ని పూడ్చేందుకు చేపట్టిన పనులు కొనసా..గుతున్నాయి. ఈ నెలాఖరు వరకు పూర్తవుతాయని ఒకవైపు అధికారులు చెబుతున్నా, కష్టమేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రుతుపవనాలు ఈసారి తొందరగా వచ్చే అవకాశం ఉందన్న నేపథ్యంలో వరద కాలువకు సకాలంలో నీటి విడుదల కొనసాగుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. వరద కాలువలో నీళ్లు ఉంటేనే పంటల సాగుకు ఢోకా ఉండదు. అయితే, సకాలంలో పూర్తయి వరద కాలువకు నీటిని విడుదల చేయడం ప్రశ్నార్థకంగా మారింది.

## బక్రీద్ పండుగకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు



24/7 జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా వ్యాప్తంగా 6 ప్రత్యేక చెక్‌పోస్టులు

హెల్ప్ లైన్ 8712686133 కు సమాచారం అందించండి

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,

## ధాన్యం సేకరణలో జాప్యంపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం



రైతుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా, నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.గురువారం మెండోరా మండలంలోని దూద్‌గావ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రైతులు తమ బాధలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. గత 10 రోజులుగా ధాన్యం కుప్పలు పోసి ఉన్నా.. గన్ని బ్యాగులు (బార్దాన్) లేవని, లారీలు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే దీనిపై తక్షణమే స్పందించి జిల్లా అధికారి డి.ఎస్.ఓ తో అక్కడీనుండే ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.




## వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

రాజంపేట మండలంలోని రాజంపేట, అరగొండ, ఎల్లారెడ్డిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా లారిలో లోడింగ్ చేస్తున్న ప్రక్రియ ను దగ్గరుండి పరిశీలించారు. రాజంపేట మండలం, అరగొండ పిఎసిఎస్ పరిధిలోని అరగొండ గ్రామంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.

## చెక్ పోస్ట్ వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 14**




ఇందల్వాయి మండల కేంద్రంలోని రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను నిజామాబాదు ఏసీపీ గారు నేడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రమంగా పశువులను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. పశువులను రవాణా చేసే వ్యక్తులు తప్పనిసరిగా సరైన పత్రాలు వెంట తీసుకురావాలని, వాటి లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చెక్‌పోస్టుల వద్ద పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి సీఐ వినోద్ గారు, ఇందల్వాయి ఎస్ఐ సందీప్ గారు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సింగ్ చౌహాన్ అనే వ్యక్తి కోర్టు సిబ్బంది పై దాడి చేయడం జరిగింది..

**ప్రజా జ్యోతి బోధన్ మే. 14..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఈ రోజు ఉదయం బోధన్ కోర్టు ఆవరణలో కోర్ట్ సిబ్బంది నరేందర్ వాహనం పక్కకి తియ్యమన్నందుకు సర్దార్ సింగ్ చౌహాన్ అనే వ్యక్తి కోర్టు సిబ్బంది పై దాడి చేయడం జరిగింది. కోర్టు సిబ్బంది నరేందర్ విధులకు ఆటంకపరిచి, దాడి చెసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడు సర్దార్ సింగ్ చౌహాన్ ను మేజిస్ట్రేట్ ముందు హాజరై పరచడం జరిగింది. మేజిస్ట్రేట్ సాయి శివ గారు రిమాండ్ విధించడం జరిగింది.

## ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణ.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎమ్మెల్యే పోచారం

**రుద్రూర్,మే14(ప్రజా జ్యోతి):** రుద్రూర్ మండలంలోని రాణంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు కాసుల సాయిలు ఇల్లును గురువారం ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి,నేరుగంటి బాలరాజ్,తోట సంగయ్య రుద్రూర్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళ సమైక్య భవనానికి భూమి పూజ చేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే** 14నిజామాబాదు రూరల్ శాసనసభ్యులు డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి గారి ఆదేశాల మేరకు సిరికొండ మండలం ముసినగర్ గ్రామంలో సుమారు ?10 లక్షల విలువగల మహిళ భవనం (వివో బిల్డింగ్) నిర్మాణ పనులను డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ వెల్మ భాస్కర్ రెడ్డి గారు శంకుస్థాపన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముసినగర్ గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్ గారు, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు ధెగవత్ మోహన్ గారు, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్ గారు, సర్పంచ్ తండా సర్పంచ్ శోభ జీవన్ గారు, గడ్డమీద తండా సర్పంచ్ కేతవత్ రాంసింగ్ గారు, సర్పంచ్ సంతోష్ గారు, మోజిరాం గారు, గడ్కోల్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గారు, ఉప సర్పంచ్ ధోని మోహన్ గారు, ఉప సర్పంచ్ లైనా శ్రీకాంత్ గారు, రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బంజారా నాయకులు మాలవత్ సంతోష్ నాయక్ గారు, మాజీ ఎంపీటీసీ నౌశీలాల్ గారు, మాజీ సర్పంచ్ భూసా దేవరాజ్ గారు, ఆకుల జగన్ గారు, సన్నీ గౌడ్ గారు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వివాహానికి హాజరైన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి



**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే** 14 సిరికొండ మండలం ముసినగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గురిజాల నరేందర్ గారి వివాహ వేడుకకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై నవదంపతులను ఆశీర్వదించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముసినగర్ గ్రామ సర్పంచ్ పిపావత్ లస్కర్ గారు, నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు మహేందర్ గారు, గ్రామ శాఖ అధ్యక్షులు ధెగవత్ మోహన్ గారు, కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్ గారు, సర్పంచ్ తండా సర్పంచ్ శోభ జీవన్ గారు, గడ్డమీద తండా సర్పంచ్ కేతవత్ రాంసింగ్ గారు, సర్పంచ్ సంతోష్ గారు, మోజిరాం గారు, గడ్కోల్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గారు, ఉప సర్పంచ్ ధోని మోహన్ గారు, ఉప సర్పంచ్ లైనా శ్రీకాంత్ గారు, రమేష్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బంజారా నాయకులు మాలవత్ సంతోష్ నాయక్ గారు, మాజీ ఎంపీటీసీ నౌశీలాల్ గారు, మాజీ సర్పంచ్ భూసా దేవరాజ్ గారు, ఆకుల జగన్ గారు, సన్నీ గౌడ్ గారు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాంధారిలో ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన ఎంఈఓ శ్రీహరి





**గాంధారి, మే 14 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)ను మండల విద్యాధికారి శ్రీహరి గురువారం పరిశీలించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, విద్యార్థుల హాజరు, తరగతి గదుల పరిస్థితి తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రెండు బ్లాకుల్లో మొత్తం ఐదు తరగతి గదులు ఉన్నట్లు అధికారులు వివరించారు. పాత బ్లాక్‌లో రెండు గదులు, మరో బ్లాక్‌లో మూడు గదులు ఉండగా ప్రస్తుతం మూడు గదులు కలిగిన బ్లాక్‌లోనే ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలో మొత్తం 61 మంది విద్యార్థులు చదువుకుంటుండగా ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. అదనంగా 13 మంది విద్యార్థులతో పూర్వ ప్రాథమిక పాఠశాలను ఒక ఉపాధ్యాయురాలు, ఒక ఆయాతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులతో విద్యాబోధన సజావుగా కొనసాగుతోందని తెలిపారు. ఉపయోగంలో లేని పాత బ్లాక్‌లోని రెండు గదుల్లో ఒకదానిలో భవిత కేంద్రం, మరొకదానిలో అంగన్వాడీ కేంద్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పాఠశాలలోని మూత్రశాలలు, మరుగుదొడ్లు పాతవైనా ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయని ప్రధానోపాధ్యాయురాలు కల్పన ఎంఈఓకు వివరించారు. అవసరమైన నీటి సదుపాయాన్ని పాఠశాల పారిశుద్ధ్య కార్మికురాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శారద, ప్రధానోపాధ్యాయురాలు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాంధారి లైబ్రరీలో భారీ పుస్తక ప్రదర్శన

**గాంధారి, మే 14 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ . రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా గాంధారి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మే 11 నుంచి 17వ తేదీ వరకు కొనసాగుతున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ "పుస్తక ప్రదర్శన" ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథపాలకుడు పి. వి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గాంధారి శాఖా గ్రంథాలయంలో ఉదయం 11:30 గంటలకు ప్రారంభం కానుంది. స్థానిక సర్పంచ్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, యువత మరియు పుస్తక ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథపాలకుడు కోరారు. వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలను ప్రదర్శనలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

## సాటాపూర్ లో బడిబాట కార్యక్రమం.




**రెంజల్, మే 14(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలే లక్ష్యంగా తెలుగు, ఉర్దూ మీడియం పాఠాశాల ల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠాశాల ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివితే కలిగే ప్రయోజనాలను స్థానికులకు పాఠశాల బృందం వివరించినట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి పాఠశాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులు ఉచితంగా అందిస్తున్న విషయాన్ని గ్రామస్తులకు పాఠశాల బృందం వివరించింది. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని తెలియజేసేలా విద్యార్థులు ర్యాలీలో చేసిన నినాదాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్ పిఆర్టీయు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయులు గంగారాం, పరుశు రాం, శ్రీకర్, షబానా,సాయిలు విద్యార్థులు, తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైనేజీ కాలువ నిర్మాణం పనులను ప్రారంభించిన ఎంపీడీవో అనంతరావు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 14**



ఇందల్వాయి మండల పరిధిలోని ఇందల్వాయి తాండ గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్డు డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను ఎంపీడీవో అనంతరావు ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. పనుల ప్రారంభోత్సవం అనంతరం ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి పెల్లికి దశలవారీగా సిసి రోడ్ నిర్మించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిర్మించిన సిసి రోడ్లను ప్రజలంతా సంరక్షించుకోవాలని భారీ వాహనాలు కేజీవిల్ లాంటి బండ్లను రోడ్లపై నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. అనంతరం సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ రావడానికి లభించిన అభివృద్ధి అవకాశాన్ని ప్రజలు సహకారంతో విజయవంతం చేయాలని ఆయన అన్నారు గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ జాస్మిన్ ఉప సర్పంచ్ వాడు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ప్రగతి ప్రణాళిక విద్య వారోత్సవాలు





ఎంఈఓ ఆనంద్ రావు

**రామారెడ్డి మే 14 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు భాగంగా రామారెడ్డి మండలం లోని ప్రతి పాఠశాలలో బడిబాట కార్యక్రమం మరియు పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం నందు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వము అందచేస్తున్నటువంటి సౌకర్యాలను ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ స్కూల్ బ్యాగ్ షూస్ అందజేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ప్రతిరోజు ఉదయం టిఫిన్ తో పాటు పాలు రాగి జావా మధ్యాహ్నం లంచ్ ఇవ్వనున్నట్లుగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసినదిగా తల్లిదండ్రులను కోరడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యాము, టాయిలెట్స్, ఉన్నత పాఠశాలలో సైన్స్ మ్యాస్ ల్యాబ్లు డిజిటల్ బోధనతో కూడిన విద్యా బోధన ఉపాధ్యాయులచే అందించబడుతుందని విద్యార్థులను మంచి ప్రతిభావంతులుగా తీర్చి దిద్దుతామని తెలియజేయడం జరిగింది. కావున మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించవలసిందిగా ఎంఈఓ ఆనంద్ రావు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## ఇస్రోజీవాడి పి ఏ సి ఎస్ సెంటర్‌లో వరి ధాన్యం కొనుగోలు ఆలస్యం

రైతుల ఇబ్బందులపై అదనపు కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్ చిందం మల్లేష్
రైతులకు నష్టం జరగకుండా వెంటనే ధాన్యం తరలించాలి
అధికారులను కోరిన గ్రామ సర్పంచ్



**కామారెడ్డి రూరల్ మే 14 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామం లో రైతులు ఎదుర్కొంటున్న వరి ధాన్యం కొనుగోలు సమస్య రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తోంది. గ్రామంలోని పి ఏ సి ఎస్ సెంటర్‌లో రైతులు తెచ్చిన వరిధాన్యం భారీగా పేరుకుపోయి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ చిందం మల్లేష్ రైతుల తరఫున ముందుకు వచ్చి జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి సమస్యను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇస్రోజీవాడి పి ఏ సి ఎస్ సెంటర్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో రైతులు రోజులు తరబడి సెంటర్ చుట్టూ తిరుగుతున్న పరిస్థితి నెలకొంది. కాంటాలు వేగంగా జరగకపోవడంతో సుమారు 200 వరి కుప్పలు సెంటర్‌లో పేరుకుపోయాయని సర్పంచ్ తెలిపారు. రైతులు అప్పులు చేసి పంట పండించగా, ఇప్పుడు ధాన్యం అమ్మకాలలో జాప్యం జరుగుతుండటంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమయ్యే పరిస్థితులు ఉండటంతో బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసిపోతే రైతులకు భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. రైతులు కష్టపడి పండించిన పంట నష్టపోకుండా వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి ధాన్యాన్ని లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని ఆయన అదనపు కలెక్టర్‌ను కోరారు.

అలాగే పి ఏ సి ఎస్ సెంటర్‌లో సంచులు, లారీలు సరిపడా అందుబాటులో లేకపోవడం వల్ల కూడా ఆలస్యం జరుగుతోందని తెలిపారు. వెంటనే అవసరమైన సంచులు పంపించడంతో పాటు రవాణా సౌకర్యాలు పెంచాలని కోరారు. రైతులు రాత్రింబవళ్లు సెంటర్ వద్దే కాపలా కాస్తూ ఉండాల్సి వస్తోందని, దీంతో వారికి మానసికంగా కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. సర్పంచ్ చిందం మల్లేష్ వినతిపై స్పందించిన అదనపు కలెక్టర్ సమస్యను సానుకూలంగా స్వీకరించినట్లు సమాచారం. పి ఏ సి ఎస్ అధికారులు మరియు రైస్ మిల్లర్లతో మాట్లాడి ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. సెంటర్‌లో పేరుకుపోయిన వరి ధాన్యాన్ని వీలైనంత త్వరగా ఖాళీ చేయించి రైతులకు ఉపశమనం కలిగిస్తామని అధికారులు భరోసా ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న సర్పంచ్ చిందం మల్లేష్ చర్యలను గ్రామ రైతులు అభినందిస్తున్నారు. గ్రామ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

ఇక రైతులు మాత్రం ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు ప్రక్రియను పూర్తిస్థాయిలో వేగవంతం చేయాలని కోరుతున్నారు. ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి తరలిస్తేనే రైతులకు న్యాయం జరిగినట్టవుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## ప్రొఫెసర్ . జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ఘన శ్రీకారం



**గాంధారి, మే 14 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం గాంధారి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ గాంధారి పాఠశాల మరియు జెడ్పీహెచ్ఎస్ గాంధారి కాంప్లెక్స్ పాఠశాలల ఆధ్వర్యంలో "ప్రొఫ్. జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను ప్రజలకు వివరించడంతో పాటు బడి ఈడు పిల్లలను గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖాధికారి శ్రీహరి ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రతి విద్యార్థి విద్యాబ్యాసం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ గాంధారి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, ఎంపీయూపీఎస్ తిప్పారం ఉపాధ్యాయ బృందం, ఎంపీపీఎస్ గాంధారి పాఠశాల ఉపాధ్యాయులు, ఏఏపీసీ సభ్యులు, ఎంపీపీఎస్ గర్ల్స్ గాంధారి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యంపై ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆగ్రహం

**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 14**

**దూద్‌గావ్ కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి మాట్లాడిన ఎమ్మెల్యే వేముల**

**తరుగు' పేరిట రైతులను నిలువు దోపిడీ చేస్తే ఊరుకోం: వేముల హెచ్చరిక**

**డీఎస్ఓ కి ఫోన్ చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలిపారు**





**మెండోరా (బాల్కొండ నియోజకవర్గం):** రైతుల సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా, నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.గురువారం మెండోరా మండలంలోని దూద్‌గావ్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా రైతులు తమ బాధలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. గత 10 రోజులుగా ధాన్యం కుప్పలు పోసి ఉన్నా.. గన్ని బ్యాగులు (బార్దాన్) లేవని, లారీలు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే దీనిపై తక్షణమే స్పందించి జిల్లా అధికారి డి.ఎస్.ఓ తో అక్కడీనుండే ఫోన్లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు.దూద్‌గావ్ పెద్ద గ్రామం అయినప్పటికీ ఇక్కడ గన్ని బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని, కేవలం 6 వేల సంచులు మాత్రమే పంపడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే సరిపడా బార్దాన్ పంపాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభమైనప్పటి నుండి కేవలం 3 లారీలు మాత్రమే రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం 50 నుండి 60 లారీల ధాన్యం నిల్వ ఉందని, వెంటనే లారీల సంఖ్య పెంచాలని కోరారు.నిజామాబాద్‌లోని ముకుంద రైస్ మిల్, పాల్ది ట్రేడింగ్ కంపెనీ, సిద్ధి రామేశ్వర రైస్ మిల్ వంటి చోట్ల క్వింటాల్‌కు 3 నుండి 4 కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి వచ్చింది. 41.5 కిలోలకు బదులు 45.5 కిలోల వరకు నింపుతున్నారని, ఇది రైతులను నిలువునా ముంచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం వెంటనే తరుగు 41.5 కంటే మించి లేకుండా ధాన్యం దించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దూద్‌గావ్ సరిహద్దు గ్రామం కావడంతో అధికారులు ఇక్కడి రైతుల పట్ల వివక్ష చూపుతున్నారని, నిన్న కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఇకపై జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. .41.5 కిలోలు మాత్రమే తీసుకోవాలని. "కలెక్టర్ నాకు స్పష్టమైన హామీ ఇచ్చారు కానీ క్షేత్రస్థాయిలో మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారు. వెంటనే మొర్తాడ్, దూద్‌గావ్ కేంద్రాల నుండి ధాన్యం తరలింపు చేపట్టాలి. తరుగు పేరిట అదనంగా ఒక్క కిలో తీసుకున్నా ఊరుకోం" అని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు. కోనసముందర్ కేంద్రంలో ఇప్పటికే నాలుగు లారీలు లోడ్ అయ్యాయని, రాబోయే ఐదు రోజుల్లో అక్కడి కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు రేపటి నుండి ధూజ్‌గాం సైడ్ లారీలను పంపాలని, ట్రాన్స్‌పోర్టర్లను యాక్టివేట్ చేసి ధాన్యం ఎగుమతిలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. ముకుంద రైస్ మిల్, సిద్ధి రామేశ్వర రైస్ మిల్లులతో పాటు పాల్దె లోని రైస్ మిల్లుల కూడా ధాన్యం తరుగు లేకుండా వేగంగా దించుకునేలా చూడాలని సూచించారు. కలెక్టర్ 10 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, అధికారులు 8 రోజులనే టార్గెట్‌గా పెట్టుకుని పని చేయాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి నొక్కి చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేసేలా, సకాలంలో మిల్లులకు చేరేలా నిరంతరం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.. క్షేత్రస్థాయిలో అధికారులు, రైతులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

మార్కెఫెడ్ ఐవీ తో మాట్లాడిన ఎమ్మెల్యే వేముల
మెండోరా మండల కేంద్రంలో మొక్కజొన్న రైతులు
ఇబ్బందులపై స్పందించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
మెండోరా మండల కేంద్రంలో పేరుకుపోయిన మొక్కజొన్న బస్తాలు.సుమారు 12,000 గన్నీ బ్యాగుల (సంచుల) కొరత.
ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి.
గతంలో కిసాన్ నగర్ సమస్యను పరిష్కరించినందుకు ధన్యవాదాలు. బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని మెండోరా మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను మరియు రైతుల సమస్యలను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న గన్నీ బ్యాగుల కొరతను గమనించిన ఆయన, తక్షణమే సంబంధిత ఉన్నతాధికారి మార్కెఫెడ్ డిఎం తో ఫోన్లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెండోరా మండల కేంద్రంలో రైతుల వద్ద సుమారు 10 నుండి 12 వేల మొక్కజొన్న బస్తాలు సిద్ధంగా ఉన్నాయని, అయితే సంచుల కొరత కారణంగా కొనుగోలు ప్రక్రియ ఆగిపోయిందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గతంలో తాను కోరిన వెంటనే కిసాన్ నగర్ క్లస్టర్ కు గన్నీ బ్యాగులు పంపించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూనే, అదే విధంగా మెండోరా గ్రామానికి కూడా వెంటనే 12,000 సంచులను పంపించాలని కోరారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి గింజను కొనుగోలు చేసేలా అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మెడికల్ షాపుల బంద్ కు సహకరించాలి.




ఎస్ఐ,తహసీల్దార్ కు వినతి పత్రం అందజేత.

**రెంజల్, మే 14(ప్రజాజ్యోతి ):** ఆల్ ఇండియా మెడికల్ షాప్స్ బంద్ చెయ్యాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆన్లైన్ లో ఔషధ విక్రయాలను నిలిపివేయాలని కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్లను నిలిపివేయాలని, నకిలీ ఔషాదలను నివారించాలని ఆన్లైన్లో దొరికే స్టేరాయిడ్స్ వంటి మందులను డాక్టర్ యొక్క రసీదు ఉంటేనే అమ్మకాలు జరపాలని దేశవ్యాప్తంగా మెడికల్ షాప్ లను 20వ తేదీన బంద్ చెయ్యాలని రెంజల్ మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు గుజ్జుల దయాకర్ రెడ్డి స్థానిక ఎస్ఐ చంద్రమోహన్, మరియు తహసీల్దార్ శ్రావణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో మండల కెమిస్ట్రీ అండ్ డ్రగిస్ట్ ఉపాధ్యక్షులు అనంత ప్రవీణ్ గౌడ్, కార్యదర్శి షేక్ ఏజాస్ అహ్మద్,మెడికల్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం..



**ప్రజా జ్యోతి బోధన్ మే. 14..** నిజాంబాద్ జిల్లా బోధన్ నుండి సాలూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. బోధన్ నుండి నాందేడ్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నారు ఆర్టిసి బస్సు సాలూరు మండల శివారులో ఇండియన్ పెట్రోల్ బంక్ దగ్గర్లో చెట్టు విరిగి బస్సు పై పడబోయింది డ్రైవరు చకచక్యంగా వ్యవహరించి హ్యాండ్ బ్రేక్ వేయడంతో ప్రయాణికులకు పెద్ద ప్రమాదం తప్పింది ప్రయాణికుల్లో ఒకరికి మాత్రమే ఖాయమైంది పూర్తి సమాచారం వివరాలు తెలియాల్సింది

## బండిస్థాయి భగత్ అరెస్టుకు డిమాండ్ బోధనలో పిఓడబ్ల్యు. నిరసన..




**ప్రజా జ్యోతి బోధన్ మే. 14..** నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని. బండి సాయి భగీరథ అరెస్టు డిమాండ్ బోధన్ పి ఓ డబ్ల్యు నిరాస న. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమారుడిని బండి సాయి భగీరథ పై నమోదైన ఫోకో కేస్ ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరాస న కార్యక్రమం నిర్వహించారు

## దళితుల భూమిపై కన్ను వేసిన గ్రామ పెద్దలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే.** 14 ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామానికి సంబంధించిన గత అనేక దశాబ్దాలుగా దళితుల అభినందనలు ఉన్న అసైన్మెంట్ భూమిని గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ వారు దానిని తమ అవసరాల కోసం స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించటంతో గత కొన్ని రోజులుగా వివాదాస్పదంగా మారి ఘర్షణ వాతావరణం ఏర్పడిందని ఈ సమస్యపై ఇప్పటికే అధికారుల దృష్టికి పోలీసుల దృష్టికి గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ నాయకులు తీసుకెళ్లడంతో ఈరోజు ఏసీపీ ఆర్డీవో మండల తాసిల్దారుల ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయంలో చర్చలు జరగడం జరిగింది దళితుల ఆధీనంలో ఉన్న భూమిని గ్రామాభివృద్ధి కమిటీ వివాదాస్పదంగా మార్చటం జరిగిందని దాన్ని దళితులకే కేటాయించాలని పెత్తందారుల ఆధీనంలో ఉన్న అసైన్మెంట్ భూమిని వెలికి తీసి పేదలకు పంచాలని లేదా ప్రభుత్వం సాధీనం చేసుకోవాలని గ్రామస్తులు సిపిఎం పార్టీ నాయకులు సూచించటం జరిగింది అధికారులు గ్రామంలో ఉన్న వైశాల్యాలను పెంచకుండా ఉండటం కొరకు ఆ వివాదాస్పద భూమి జోలికి కొద్ది రోజులు ఎవరూ వెళ్ళకూడదు అని 145 సెక్షన్ అమలు జరుపుతామని చెప్పటం జరిగింది ఇప్పటికే ఆ భూమిని చదును చేయటానికి దళితులు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టారని అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు గ్రామాభివృద్ధి కమిటీ వారు చేయటం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు ఈ చర్చల్లో అధికారులతో పాటు సిపిఎం పార్టీ నాయకులు ఏ రమేష్ బాబు జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట రాములు పి వెంకటేష్ కార్యదర్శులకు సభ్యులు కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ నాయకులు కొత్త నరసింహులు గ్రామ దళిత సంఘం నాయకులు జగదీష్ మరియు మహేష్ నరసిమ్ములు అశోక్ తదితరులతో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు పాల్గొన్నారు

## వర్ష సూచన నేపథ్యంలో ధాన్యం వెంటనే తరలించాలి ఆర్డీవో రాజేంద్ర కుమార్



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 14** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం ప్యాడి సెంటర్ లతో పాటు పింగళి పాడి సెంటర్ ను ఆర్డీవో రాజేందర్ కుమార్ బాలయ్య తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్యాడి సెంటర్లో ధాన్యం నిల్వ పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుత వర్ష సూచనలు అన్న నేపథ్యంలో ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని ప్యాసి సెంటర్లో నిల్వ ఉంచకుండా వెంటనే తరలించాలని ఆర్డీవో రాజేంద్రకుమార్ ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు ట్రాన్స్పోర్ట్ లేదా రైస్ మిల్లలతో ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తరలింపులో జోక్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆడియో పేర్కొన్నారు రైతుల సమస్యలు పరిశించడానికి అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో సముద్రపు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో సతీష్





**జక్రాన్ పల్లి , మే 14 ( ప్రజా జ్యోతి )** జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ లో ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనులను ఎంపీడీవో సతీష్ కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు కూలీల హాజరు పట్టికను పరిశీలించారు అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో జాబ్ కార్డు ఉన్న వారందరూ అధిక సంఖ్యలో ఉపాధి పనులకు హాజరుకావాలని ,ఎండలు అధికంగా ఉన్నందువల్ల ఉదయం 6 గంటలకే పనులకు హాజరుకావాలని అన్నారు వేసవి నేపథ్యంలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ గంగ నరసయ్యకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఈసీ నిహారిక , టి ఏ రాంబాబు , గ్రామ పంచాయతీ సెక్రెటరీ దివ్య , ఫీల్డ్ అసిస్టెంట్ గంగ నరసయ్య , ఉపాధి కూలీలు పాల్గొన్నారు
,

## చిట్టాపూర్ లోబడిబాట ర్యాలీ, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం



**ప్రజా జ్యోతి,బాల్కొండ మే 14,** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులు, గ్రామ పెద్దలు నిర్వహించనైనది. ప్రభుత్వ పాఠశాల లో గల సౌకర్యాలను, విద్యా ప్రాముఖ్యానికి సంబంధించిన నినాదాలను ఇస్తూ గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించనైనది. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లోని వసతులు, విద్యా బోధన గూర్చి, సమ్మర్ క్యాంప్ ప్రాముఖ్యత గురించి, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచుట గురించి వివరించనైనది.తరగతి వారీగా అధిక హాజరు శాతం ఉన్న విద్యార్థులకు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు, వివిధ కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందించనైనది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సట్ల గంగా ప్రవీణ్, సూర్య ప్రకాష్, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నర్సారెడ్డి, భృగు మహర్షి, రామారెడ్డి, శ్రీనివాస్ ప్రవీణ్, పద్మ, రాజేందర్ గౌడ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ మనందరి బాధ్యత.



జెడ్పిహెచ్ఎస్ జాన్కంపేట్‌లో బడిబాట -- విద్యా వారోత్సవాలు.

**ఎడపల్లి మే 14 (ప్రజాజ్యోతి)** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట మరియు విద్యా వారోత్సవాల సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ జాన్కంపేట్ పాఠశాలను డిఆర్డిఓ సాయన్న సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారానే తాము ఉన్నత చదువులు అభ్యసించి ఈ స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని వాటి పరిపుష్టికి అందరూ తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోన్స్, జాన్కంపేట్ సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు ఆకారం సాయిలు, తహెర్, క్రాంతి, మురళి, ఆనంద్, కోడెల లక్ష్మి, రాధాకిషన్ గౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ సూత్రాలు సప్త పరివర్తన"ను ప్రజలు ఆచరించాలి

## మాజీ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్



**హైద్రాబాద్ :** ;దేశ ఆర్థిక భద్రత కోసం ప్రధాని మోదీ సూచించిన "సప్త సూత్రాలు ? సప్త పరివర్తన"ను ప్రజలు ఆచరించాలని మాజీ ఎంపీ, బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూదేశ ఆర్థిక భద్రత కోసం ప్రధానమంత్రి మోదీ సూచించిన "సప్త సూత్రాలు ? సప్త పరివర్తన" గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలు, ముఖ్యంగా రష్యా?ఉక్రెయిన్ యుద్ధం, గల్ఫ్ ప్రాంత పరిణామాలు వంటి అంతర్జాతీయ పరిస్థితులు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో భారతదేశం నుంచి "ఆవలవశ్రీనీజూవట ఔజీబితినీని"గా ఎదగాలంటే దేశ ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు.దేశ అభివృద్ధి రేటు దెబ్బతినకుండా, భవిష్యత్ ఆర్థిక సవాళ్లను ముందుగానే ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ గారు ప్రజల ముందుకు తీసుకువచ్చిన ఈ సప్త సూత్రాలు రాజకీయాల కోసం కాకుండా దేశ ఆర్థిక భద్రత కోసం చేసినబాధ్యతాయుతమైన విజ్ఞప్తి అని అన్నారు.భారతదేశం ప్రస్తుతం భారీ ట్రేడ్ డెఫిసిట్‌ను ఎదుర్కొంటోందని పేర్కొంటూ, ప్రతి సంవత్సరం సుమారు 700 బిలియన్ డాలర్ల దిగుమతులు జరుగుతుండగా, ఎగుమతులు దాదాపు 400 బిలియన్ డాలర్ల వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సుమారు 300 బిలియన్ డాలర్ల ట్రేడ్ డెఫిసిట్ దేశ కరెన్సీ విలువపై ప్రభావం చూపుతోందన్నారు.దేశ కుటుంబ పెద్దగా ప్రధాని మోదీ గారు 140 కోట్ల భారతీయుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కొన్ని బాధ్యతాయుతమైన సూచనలు చేశారని పేర్కొన్నారు. "ఖతీవలవనిబితినీని తిబ ఃవబిబివతీ ఎప్రజీని అబీతీవ" అన్న సూత్రంతో భవిష్యత్ సంక్షోభాలను ముందుగానే అరికట్టేందుకు ఈ చర్యలు అవసరమని తెలిపారు.ప్రధాని మోదీ గారు సూచించిన సప్త సూత్రాల్లో ముఖ్యంగా ఒక సంవత్సరం పాటు బంగారం కొనుగోళ్లను వాయిదా వేయాలని కోరారని, శాశ్వతంగా కొనొద్దని కాదు, కేవలం తాత్కాలిక నియంత్రణ మాత్రమేనని స్పష్టం చేశారు. భారతదేశం ప్రపంచంలో చైనా తర్వాత అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశమని, ప్రతి సంవత్సరం దాదాపు 800 టన్నుల బంగారం దిగుమతి అవుతోందని తెలిపారు. దీని విలువ సుమారు రూ.5.5 లక్షల కోట్ల నుంచి రూ.6 లక్షల కోట్ల వరకు ఉంటుందని, ఇందులో 95 శాతం వ్యక్తిగత వినియోగానికే ఉపయోగపడుతోందన్నారు. భారతీయుల వద్ద ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక ప్రైవేట్ గోల్డ్ నిల్వలు ఉన్నాయని, కేవలం 25 శాతం బంగారం కొనుగోళ్లు తగ్గించినా భారీగా విదేశీ మారక ద్రవ్యం ఆదాచేయవచ్చన్నారు. అదే మొత్తాన్ని భూమి, తయారీ రంగం లేదా మార్కెట్లలో పెట్టుబడులుగా మళ్లిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని తెలిపారు.పెట్రోల్, డీజిల్ దిగుమతులపై భారత్ భారీగా ఖర్చు చేస్తోందని పేర్కొంటూ, ప్రజలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, కార్ పూలింగ్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచి, అనవసర ప్రయాణాలను తగ్గిస్తే విదేశీ మారక ద్రవ్యం ఆదాఅవుతుందన్నారు.కరోనా సమయంలో విజయవంతంగా అమలైన "చినీతీని ఈతీనీఎ ఊనీఎవ" విధానాన్ని సాధ్యమైనంత వరకు కొనసాగిస్తే ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు."నేను ఒక డాక్టర్‌గా చెబుతున్నాను? భారతదేశంలో అధికంగా వంటనూనె వినియోగం జరుగుతోంది. ఫ్రైడ్ ఫుడ్స్ అధికంగా తినడం వల్ల బీపీ, షుగర్, కొలెస్ట్రాల్, ఊబకాయం వంటి అనేక వ్యాధులు పెరుగుతున్నాయి. ప్రతి కుటుంబం నెలకు కనీసం ఒక లీటర్ ఆయిల్ వినియోగం తగ్గించినా దేశానికి వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది. ప్రజల ఆరోగ్య ఖర్చులు కూడా తగ్గుతాయి" అని డా. బూర నర్సయ్య గౌడ్ గారు పేర్కొన్నారు.సహజ వ్యవసాయం, ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా ఎరువుల దిగుమతులను తగ్గించవచ్చని, భూమి సారాన్ని కాపాడటంతో పాటు రైతులకు దీర్ఘకాల ప్రయోజనం కలుగుతుందని తెలిపారు."స్వదేశీ" ఉత్పత్తులను వినియోగించాలన్న ప్రధాని పిలుపు వెనుక స్పష్టమైన ఆర్థిక దృష్టి ఉందని పేర్కొంటూ, విదేశీ బ్రాండ్లపై ఆధారపడకుండా భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తే దేశ సంపద దేశంలోనే ఉంటుందన్నారు. చిన్న ఉత్పత్తుల నుంచి లగ్జరీ వాహనాల వరకు స్వదేశీకి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విదేశీ పర్యటనలు, డెస్టినేషన్ వెడ్డింగ్స్‌పై భారతీయులు భారీగా ఖర్చు చేస్తున్నారని, మన దేశంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు ఉన్నప్పుడు విదేశీ ఖర్చులను కొంతవరకు తగ్గించడం ద్వారా కూడా విదేశీ మారక ద్రవ్యం సేవ్ చేయవచ్చన్నారు.ఈ సప్త సూత్రాలను ప్రజలు కనీసం 25 శాతం స్థాయిలో అయినా అమలు చేస్తే దేశ ట్రేడ్ డెఫిసిట్‌ను గణనీయంగా తగ్గించవచ్చని, రూపాయి విలువ బలపడుతుందని, భారతదేశం మరింత ఆర్థికంగా శక్తివంతమైన దేశంగా ఎదుగుతుందని తెలిపారు.బంగారం పెట్టుబడుల కంటే భూమి, ఉత్పత్తి రంగాలు, మార్కెట్లలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉనీశ్రీట ఇఈఉలు, ూనీలవతీవతిణని ఉనీశ్రీట ఃనీనిటబ వంటి ప్రత్యామ్నాయాల ద్వారా కూడా పెట్టుబడులు పెట్టవచ్చన్నారు.ప్రధాని మోదీ గారు "ఖతీజీఇబితిఇవ చిప్తజీబి జనీబీ ఖతీవజీఇప్త" అనే విధానాన్ని స్వయంగా ఆచరిస్తున్నారని పేర్కొంటూ, దేశ నాయకులు, ముఖ్యమంత్రులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు ముందుగా ఈ సూత్రాలను పాటిస్తే ప్రజలు కూడా అనుసరిస్తారని తెలిపారు.భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన "యద్యదాచరతి శ్రేష్ఠస్తత్తదేవేతరో జనః" అనే శ్లోకాన్ని ఉదహరిస్తూ, నాయకులు ఏది ఆచరిస్తారో ప్రజలు అదే అనుసరిస్తారని పేర్కొన్నారు. దేశ ప్రయోజనం కోసం అందరూ కలిసి ఈ మార్పులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ అంశాలను రాజకీయ కోణంలో కాకుండా జాతీయ ప్రయోజన దృష్టితో చూడాలని ప్రజలను కోరుతూ, భారతదేశం ఆర్థికంగా మరింత బలోపేతం కావాలంటే ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని డా. బూర నర్సయ్య గౌడ్ పేర్కొన్నారు.

# కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ కేసు

## ముగ్గురు నిందితుల అరెస్ట్







**కరీంనగర్ :** కరీంనగర్ లో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ దొపిడి కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు సీజ్ చేసారు. దొంగలు నగలు దోచుకొని బైకులపై మహారాష్ట్ర నుంచి బెంగాల్కు పరారైయినట్లు గుర్తించారు. ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ.82,02,000/- విలువైన ఆభరణాలు దోచుకున్నారు. ఈ ఘటనలో నలుగురు స్టాఫ్ గాయపడ్డారు. రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ను బుధవారం సాయంత్రం 4:00 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్పై తీసుకువచ్చారు. బీహార్కు చెందిన ది గోల్డెన్ థీఫ్ సుబోద్ సింగ్ ఈ చోరీకి మాస్టర్ మైండ్గా గుర్తించారు పోలీసులు. చోరీలో ఐదుగురు దొంగలు పాల్గొన్నారు. ఇప్పటివరకు ముగ్గురు అరెస్ట్ అయ్యారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా చోరీలో 13 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. గ్యాంగ్ లీడర్ సుబోద్ సింగ్, 10 మంది నిందితులు ఇంకా దొరకలేదు. ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. సుభోద్ సింగ్ అనుచరుల సమాచారంతో రఘునాథ్ కర్మాకర్ మంచిర్యాలకు వెళ్లి రైలులో చంద్రపూర్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు 02-05-2026 న గడ్‌చందూర్ పరిసరాల్లో ఆరు పిస్టల్స్ మరియు మ్యాగజైన్లు అందజేశారు. అనంతరం రఘునాథ్ కర్మాకర్ ఆయుధాలతో ధర్మపురికి తిరిగి వచ్చాడు.03-05-2026న ఉదయం ఐదుగురు నిందితులు ధర్మపురిలో వారు ఉన్న లాడ్జ ఖాళీ చేసి రెండు బైక్‌ల పై బయలుదేరారు. బ్యాగులను కొండ ప్రాంతంలో దాచిపెట్టి, అక్కడే వారి బైక్ నంబర్ ప్లేట్లు మార్చి, వెలిచాల ఎక్స్ రోడ్ వద్దకి చేరుకొని అక్కడ టిఫిన్ చేసి, దోపిడీ ప్రణాళికను మరోసారి చర్చించారు. తరువాత ఉదయం 10:50 గంటలకు ఖఓఏ జ్యువెలరీ షాప్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం రాధే ఏ అభయ్ కస్టమర్‌లా షాప్‌లోకి వెళ్లి పరిస్థితిని గమనించాడు. రాధే మెస్సేజ్ ఇచ్చిన తర్వాత మిగతా నిందితులు లోపలికి ప్రవేశించి సిబ్బందిని ఆయుధాలతో బెదిరించారు. నగలు దోచుకొనే సమయంలో స్టాఫ్ ప్రతిఘతించారు. దాంతో నిందితులు వారి వద్ద ఉన్న ఆయుదాలతో స్టాఫ్ పై కాల్పులు జరిపారు. నిందితులు షాప్ నుండి పారిపోతూ వారు షాపులో దోచుకున్న ఒక ఆభరణాల బ్యాగ్‌ను తీసుకుని పారిపోయారు. ఆందోళనలో మరో బ్యాగ్‌ను షాప్‌లోనే వదిలివేశారు. ముందుగా నిర్ణయించిన మార్గంలో ధర్మపురికి చేరుకున్నారు.సనోజ్, రాధే ఏ అభయ్, ప్రద్యుమన్ గోదావరి నది ఒడ్డున పల్సర్ బైక్‌ను వదిలి నడుచుకుంటూ నది దాటి మంచిర్యాల నుంచి రైలులో పరారయ్యారు.మరోవైపు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ మరియు మిశ్రా ఆభరణాల బ్యాగ్‌తో అపాచీ బైక్‌పై గుండాల అడవి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తెలుపు రంగు క్రెటా కారులో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్ మరియు బైక్ అప్పగించి సమీప రైల్వే స్టేషన్ ద్వారా బీహార్‌కు పారిపోయారు. సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఇప్పటివరకు 13 మంది నిందితులను గుర్తించాయి.

# పట్టణంలో ట్రాఫిక్ పునరుద్ధరణకు పోలీస్ చర్యలు

**కోదాడ :** కోదాడ పట్టణంలో ముఖ్య కూడల వద్ద ట్రాఫిక్ క్రమవృద్ధీకరణ చర్యలను ఎస్పీ నర్సింహ స్థానిక పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సామాన్య ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ట్రాఫిక్ పునరుద్ధరణ చర్యలను పటిష్టంగా చేపట్టాలని తెలిపారు. రోడ్లు ఆక్రమించి ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి స్థానిక మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని సర్దుబాటు చేయాలని రోడ్లపై దుకాణ సామాగ్రి పెట్టకుండా చూడాలని ట్రాఫిక్ పోలీసులను పట్టణ పోలీసులను ఆదేశించారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పునరుద్ధరణ కోసం ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజలు వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడపాలని తెలిపారు. పట్టణ కేంద్రంలో వాహనాలు నడిపేటప్పుడు ఇతరులకు ఇబ్బంది కలగకుండా క్రమ పద్ధతిలో నడపాలని కోరారు. అవసరమైనచోట రోడ్డు మరమ్మతులు చేపిస్తున్నామని అన్నారు. ఎస్పీ వెంట స్థానిక డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి పోలీసు సిబ్బంది ఉన్నారు.



## డీజిల్ పెట్రోల్ వద్దు బ్యాటరీ

### సోలార్ ముద్దుగ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి

**వరంగల్ :** వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు ముఖ్య ఉద్దేశం పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడుఆధారపడవద్దని ఇతర దేశాల మీద ఆధారపడవద్దని ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ యొక్క ఎఫెక్ట్ భారతదేశ మీద కూడా పడుతుందని దాని ద్వారా సమర్లు విజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు టైముకుఅందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం ఇది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచాలి పెట్రోల్ డీజిల్ ని ఆదా చేయాలి పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పది దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని అలాగాకముఖ్యమంత్రులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు వారి యొక్క సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు నడవాలని రాజనాల స్వేరి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూలపాక ప్రసాద్ మాగంటి శివ గంద్రకోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు...

## 15 నుండి బాలసంస్కార్-2026 ప్రారంభం

### సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి

**హన్మకొండ :** శ్రీరామకృష్ణ సేవా మందిరం, కె ఎల్ ఎన్ రెడ్డి కాలనీ, హనుమకొండ యందు "బాలసంస్కార్-2026 వేసవి శిక్షణా శిబిరం" ఈ నెల 15 నుండి పది రోజులు ప్రతి రోజు ఉదయం 6 నుండి 11 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులుకటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నుండి జరుగనున్న "బాల సంస్కార్ 2026" కార్యక్రమంలో ఈ 10 రోజులపాటు ఉదయం గం. 5:40 ల నుండి గం 11:30ల వరకు తమ సమయాన్ని కెటాయించి, స్వచ్ఛంద వాలంటీర్ గా తమ సేవలు అందించాలన్న తపన, అభిలాష కలవారి కొరకు నిన్న (తేది:14.05.2026 శనివారం) సాయంత్రం 5 గంటలకు "వాలంటీర్ల శిక్షణ సమావేశము" మన సేవా మందిరంలో ఏర్పాటు చేయనైనది. అందులో వాలంటీర్లకు వారి బాధ్యతల పంపిణీ మరియు పాటించాల్సిన నియమనిబంధనల గురించి చర్చించి సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవడం జరిగింది. శిక్షణ సమావేశంలో పాల్గొన్న వాలంటీర్లు వేసవి శిబిరంలో పాల్గొనే అర్హత పొందడంతో పాటుగా తమ అమూల్య సేవలతో మూర్తిత్రయ ఆశీస్సులు పొంది 10 రోజుల బాలసంస్కార్-2026 వేసవి శిబిరాన్ని విజయవంతం చేయాలని కటంగూరి సత్యనారాయణ రెడ్డి కోరారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైపల్యం

### -ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైపల్యం అని, నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైందన్నారు. లీకేజీ వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శికించాలన్నారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు తోకల చిరంజీవి, ఏఐఓబిసిఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల మధు యాదవ్, జెవిఎస్ విద్యార్థి సంఘం అధ్యక్షులు చేరాల వంశీ, ఓయూ ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు ఆవుల శ్రీధర్, సురేందర్, ఏంబిసి ఫోరమ్ అధ్యక్షులు అశ్వన్, ఓయూ విద్యార్థి నాయకులు ప్రభాకర్, భాను ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## రూ. 2.58 లక్షల డ్రగ్స్ పట్టివేత..

### ఎం డి ఎం ఏ, ఓ జి కుష్, చెరస్ డ్రగ్స్ ను స్వాధీనం.

### కారుతోపాటు ఇద్దరి అరెస్ట్..



**కుత్బుల్లాపూర్ :** బడా బాబుల పిల్లల కు డ్రగ్స్ అమ్మకాలు జరిపి భారీగా సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బి టీం ఇద్దరు ఎస్ఐలు సిబ్బంది కలిసి అరెస్ట్ చేశారు. సూరారం కొంపెల్లి హై టెన్షన్ రోడ్ లో డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు, సంధ్య లతో పాటు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పక్కా సమాచారం మేరకు ఇనోవా కారును గుర్తించి నిలిపి తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కారులో ఉన్న ప్రవీణ్ వద్ద బెంగళూరు నుంచి కొనుగోలు చేసుకుని తీసుకువచ్చిన 3.24 ఎటఎజీ డ్రగ్సును, ఎలిజర్ అలియాస్ సన్నీ వద్ద 36.90 ఓ జి కుష్ 7.73 గ్రాముల చెరస్ ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ తో పాటు టవేటో కార్ ను కూడా సీజ్ చేశారు. పట్టుకున్న డ్రగ్స్ విలువ రూ. 2.58 లక్షలు గా ఉంటుందని అంచనా వేశారు. నిందితులను డ్రగ్స్ ను కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఎస్ టి ఎఫ్ బి టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు.

## పోలీసుల కళ్ళు కప్పి.. తాండూరు పోలీస్ స్టేషన్ నుండి నిందితుడి పరార్

### గత ఐదు రోజుల క్రితం సంఘటన గోప్యంగా ఉంచిన పోలీసులు

### నిందితుడి కోసం యూపీకి ప్రత్యేక బృందం

### ఇద్దరు సిబ్బందిపై వేటు పడే ఛాన్స్

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో కిడ్నాప్ కేసులో అరెస్టయిన ఓ నిందితుడు తాండూరు పోలీస్ స్టేషన్ నుండి పోలీసుల కళ్ళుగప్పి పరారైన సంఘటన చోటుచేసుకుంది. యూపీ ముజఫర్ నగర్ కు చెందిన అజీమ్ అనే వ్యక్తి తాండూర్ లోని ఓ ఎయిర్ సెలూన్ లో గత ఆర్నెల్లుగా పనిచేస్తున్నాడు.తాను నివాసం ఉండే ఏరియాలో 17 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి ఇంట్లో నుండి బాలికను తీసుకెళ్లాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తాండూరు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న తాండూర్ పట్టణ పోలీసులు గత శనివారం మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి బాలికను ఢిల్లీ తీసుకు వెళ్తున్న ఆసిఫ్ అలియాస్ అజీమ్ ను హైదరాబాదులో అరెస్టు చేసి రిమాండ్ కోసం తాండూరు తీసుకువచ్చారు. రిమాండ్ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో ఐదు రోజుల క్రితం నిందితుడు చేతికి వేసిన సంకెళ్లతో పోలీస్ స్టేషన్ నుండి పరారైనట్లు సమాచారం. నిందితుడు పరారైన సంఘటనలో విధి నిర్వహణలో ఉన్న ఇద్దరు పోలీసులపై వేటుపడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. గత ఐదు రోజుల క్రితం పోలీస్ స్టేషన్ నుండి నిందితుడు పరారైన విషయం పోలీసులు గోప్యంగా ఉంచడం గమనార్హం.

## సంపాదకీయం

# పొదుపు బాటలో 40 దేశాలు

ఒక ఏడాది పాటు ఖర్చులు తగ్గించుకోండి. బంగారం కొనుగోలు చేయకండి. విలాసవంతమైన వస్తువుల కోసం డబ్బులు వెచ్చించకండి.. ఇటీవల హైదరాబాద్ సభలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు ఇది. సహజంగానే ప్రధానమంత్రి పిలుపునకు వక్రీకరణలు చేసేస్తుంది కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు కూడా అదే పని చేసింది.. వాస్తవానికి పొదుపు అనేది మన జీవితంలో ఒక భాగం అయితే అది చాలా బాగుంటుంది.. ఉదాహరణకు మనకు జ్వరం వస్తే డాక్టర్ మాంసాహారం తినవద్దని చెబుతుంటారు. దానివల్ల ఆరోగ్యానికి ఇబ్బంది కలుగుతుందని డాక్టర్ పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తారు. దానిని మనం సానుకూలంగా తీసుకోవాలి. అంతేతప్ప వ్యతిరేకంగా తీసుకుంటే మన ఆరోగ్యమే పాడవుతుంది. ఇదే విషయాన్ని నరేంద్ర మోడీ పరోక్షంగా చెప్పారు. దేశ ప్రధాని సూచించిన పొదుపు మంత్రాన్ని మనలో చాలామంది వ్యతిరేకంగా చూస్తున్నారు గాని.. మన మాదిరిగానే ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలు పొదుపు మంత్రాన్ని పాటిస్తున్నాయి. పశ్చిమాసియా సంక్షోభం ఇప్పుడు ప్రపంచానికి కొత్త పాఠాలు నేర్పుతోంది. అయితే దీని నుంచి తేరుకోవడానికి ప్రపంచ వ్యాప్తంగా 40 దేశాలు పొదుపు చర్యలను పాటిస్తున్నాయి.. ఇంతకీ ఆ జాబితాలో ఎటువంటి దేశాలు ఉన్నాయంటేమన పక్కనే ఉన్న బంగ్లాదేశ్, శ్రీలంక, పెరూ వంటి దేశాలు పాఠశాలలకు సంబంధించిన పని దినాలను పూర్తిగా తగ్గించాయి. రిమోట్ లెర్నింగ్ విధానాన్ని పెంచేశాయి.. శ్రీలంకలో అయితే బుధవారాలలో కార్యాలయాలకు సెలవులు ప్రకటిస్తున్నారు. జోర్డాన్, పాకిస్తాన్ దేశాలలో ప్రభుత్వ అధికారులకు సంబంధించిన అంతర్జాతీయ ప్రయాణాలను పూర్తిగా నిషేధించాయి. విదేశాలకు సంబంధించిన ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వడాన్ని జోర్డాన్ పూర్తిగా తగ్గించింది. ప్రభుత్వ భవనాలలో ఏసీల వినియోగాన్ని కూడా తగ్గించాలని ఆదేశాలు జారీ చేసింది. బంగ్లాదేశ్లో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, మసీద్ ప్రాంతాలలో ఏసీల వినియోగాన్ని కనీసం 25℃ లేదా అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతకు సెట్ చేయాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీలంక, మలేషియా, థాయిలాండ్ ప్రాంతాలలో కూడా ఇటువంటి ఆదేశాలు అమలులో ఉన్నాయి. ఆస్ట్రేలియాలో ఎవరీ లిటిల్ బీట్ హెల్ప్స్ ప్రచారం మొదలైంది. ఇది ఇంధన వీడియో గాని స్వచ్ఛందంగా ప్రోత్సహిస్తూ ఉంటుంది. బ్రిటన్ దేశంలో చిన్న చిన్న వ్యాపారులు ఎలక్ట్రిక్ హీటింగ్ విధానానికి మారిపోవడానికి సిద్ధంగా ఉన్నారు. దానికోసం ఆర్థిక సహాయం పొందడానికి బాయిలర్ ఆఫ్ గ్రేడ్ పథకాన్ని ఇటీవల మొదలుపెట్టారు.. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి శ్రీలంక ప్రభుత్వం బిల్ బోర్డులపై లైట్లు ఆపివేస్తోంది. ఫిలిప్పీన్స్, పాకిస్తాన్ దేశాలలో ప్రభుత్వ అధికారులకు నాలుగు రోజుల పని దినాలు అమలులో ఉన్నాయి. ఇందులో 50% రిమోట్ వర్క్ విధానాన్ని అక్కడి ప్రభుత్వాలు అందుబాటులో తీసుకొచ్చాయి. ఇండోనేషియాలో ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు శుక్రవారం ఇంటి వద్ద నుంచి పనిచేస్తున్నారు.. మయన్మార్ దేశంలో బుధవారం రిమోట్ వర్క్ విధానం అమలులో ఉంది. వియత్నాం కూడా ఇదే విధానాన్ని అమలు చేసే పనిలో ఉంది. మరో వైపు బంగారం ఎలా అయితే మెరుస్తుందో.. దీని ఆధారంగా సాగే రంగాలు అదే స్థాయిలో దూసుకుపోతుంటాయి. అయితే బంగారం వినియోగం స్థాయిలో ఉత్పత్తి లేకపోవడంతో భారత్ లాంటి దేశం దిగుమతుల మీద ఆధారపడుతూ ఉంటుంది. ఈ దిగుమతులే ఇప్పుడు భారత్ కు గుదిబండ లాగా మారిపోయాయి.. అందువల్లే భారత ఆర్థిక వ్యవస్థ బంగారం వల్ల తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది. అంతర్జాతీయంగా ఏర్పడిన పరిస్థితుల వల్ల బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. అయినప్పటికీ బంగారం దిగుమతులు మనదేశంలో తగ్గడం లేదు. బంగారం దిగుమతికి అధికంగా ఫారెక్స్ నిల్వలను ఖర్చు చేయడం వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. దీంతో భారత్ సుంకం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. సుంకం పెంచడం వల్ల మనదేశంలో ఉన్న బంగారం, వెండి ధరలు పెరుగుతాయి. పాత బంగారం రీసైక్లింగ్ కు వచ్చేస్తూ ఉంటుంది. దీనివల్ల దిగుమతులు చాలా వరకు తగ్గుతాయి. అదే సమయంలో పన్నులు అధికంగా ఉన్నప్పుడు.. అక్రమ మార్గంలో బంగారం దేశానికి దిగుమత అయ్యే ప్రమాదం లేకపోలేదు.. దీనిని ఏ విధంగా అడ్డుకుంటారనేది తెలియాల్సి ఉంది. ఇప్పటికే మన దేశంలో ఉన్న ప్రధాన విమానాశ్రయాలలో ప్రతిరోజు కస్టమ్స్ అధికారులు విదేశాల నుంచి అక్రమంగా వస్తున్న బంగారాన్ని పట్టుకుంటున్నారు. అయితే ఇప్పుడు బంగారం మీద సుంకం పెంచిన నేపథ్యంలో.. అధికారులు దాడులను మరింత తీవ్రం చేసే అవకాశం ఉంది. ఇక మనదేశంలో బంగారం మీద సుంకం విధించడం ఇదే తొలిసారి కాదు. 2022లో బంగారం మీద సుంకం 10.75 శాతం ఉండేది. అప్పుడు దానిని 15% కి పెంచారు. 2024 లో మనదేశంలో ఆభరణాల పరిశ్రమలను ప్రోత్సహించేందుకు సుంకం మొత్తాన్ని ఆరు శాతానికి తగ్గించారు.. మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం వల్ల సుంకం మొత్తాన్ని ఆరు శాతం నుంచి 15% పెంచారు. 2012 కంటే ముందు కూడా బంగారం పై దిగుమతి సుంకం ఉండేది. అయితే బంగారం విలువతో సంబంధం ఉండేది కాదు. 10 గ్రాములకు కేవలం 300 రూపాయలు చొప్పున సుంకం వసూలు చేసేవారు. అంతర్జాతీయంగా బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యాట్ అనే విధానాన్ని కేంద్రం తీసుకొచ్చింది. అప్పుడు బంగారం విలువలో రెండు శాతం కస్టమ్స్ టాక్స్ విధించేవారు. దీంతో నాడు బంగారం మీద ఒక శాతంగా ఉన్న దిగుమతి సుంకం డబుల్ అయింది. బడ్జెట్లో అయితే దానిని నాలుగు శాతం పెంచేశారు. 2013లో రూపాయి విలువ దారుణంగా పతనమైంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు దారుణంగా పడిపోయాయి. ఈ నేపథ్యంలో ఆ సంవత్సరం ప్రభుత్వం ఏకంగా మూడుసార్లు సుంకాన్ని పెంచేసింది. 2013లో జనవరిలో నాలుగు శాతం నుంచి ఆరు శాతానికి పెంచింది. జూన్ నెలలో ఏకంగా 6 నుంచి 8 శాతానికి పెంచింది. ఆగస్టులలో 8 నుంచి 10 శాతానికి పెంచింది. 2014 అంటే నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2018 వరకు దాదాపు 10 శాతం దిగుమతి సుంకం మాత్రమే వసూలు చేసేవారు. 2019లో 12.5% పెంచేశారు. 2021 కేంద్ర బడ్జెట్లో 12.5% నుంచి 10.75% తగ్గించారు. తాజాగా 15% సుంకం పెంచిన నేపథ్యంలో.. దాని విలువలను కేంద్రం బయటపెట్టింది. 10 శాతాన్ని ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీగా.. ఐదు శాతం అగ్రికల్చర్ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్మెంట్ సెస్ గా ప్రకటించింది.

# మోదీ ప్రయోగాలతోనే రూపాయి పతనం



ఒకప్పుడు గంభీరంగా సాగిన మన కరెన్సీ ప్రయాణం నేడు డాలర్ ముందు మోకాళ్లపై నిలబడే పరిస్థితికి చేరింది. రూపాయి విలువ మరో 20 పైసలు క్షీణించిందని తెలుసుకున్నప్పుడు అది కేవలం ఒక అంకె అని అనుకుంటాం. కానీ, ఆ అంకె వెనుక ఉన్నది కోట్లాది మంది భారతీయుల కన్నీళ్లు, పెరిగిన కిరాణా బిల్లులు, భారమైన చమురు ధరలు. ఒకప్పుడు ఒక డాలర్‌కు రూ.45 నుంచి 50 ఉండేది. కానీ నేడు అది 90 దాటి 95 మధ్య ఊగిసలాడుతున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ మాత్రం అబ్బే..అంతర్జాతీయంగా డాలర్ బలపడుతున్నదని, అందుకే రూపాయి తగ్గుతున్నదని చాలా క్యాజువల్‌గా సమాధానం చెప్తున్నది. కానీ ఇది సగం నిజం మాత్రమే. మిగిలిన సగం లోపభూయిష్టమైన కేంద్ర ఆర్థిక విధానాలు, అనాలోచిత నిర్ణయాలు. ఈ అగాధం వెనుక ఉన్న అసలు కారణాలు, మోదీ సర్కార్ ఆర్థిక ప్రయోగాలను విశ్లేషించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. 2016 నవంబర్ 8..దేశ ఆర్థిక చరిత్రలో ఒక చీకటి రోజు. ప్రధాని మోదీ ఒక్క ప్రకటనతో దేశంలోని 86 శాతం నగదును రద్దు చేశారు. నల్లధనం పోతుందని, తీవ్రవాదం అంతమవుతుందని పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కానీ రిజర్వ్ బ్యాంక్ గణాంకాలే ఆ హామీల బుగ్గను పేల్చేశాయి. రద్దయిన నోట్లలో 99.3 శాతం మళ్లీ బ్యాంకులకు చేరిపోయాయి. అంటే నల్లధనం ఎక్కడికి పోయింది? అదంతా తెల్లగా మారిపోయిందా? ఈ ప్రయోగం వల్ల సామాన్యుడికి ఒరిగిందేమీ లేదు. కానీ, చిన్న వ్యాపారాలు, అసంఘటిత రంగం కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. సుమారు 1.5 మిలియన్ ఉద్యోగాలు గాలిలో కలిసిపోయాయని సీఎంఐఈ నివేదికలు ఘోషిస్తున్నాయి. ఒక దేశం కరెన్సీపై నమ్మకం ఆ దేశ ఆర్థిక స్థిరత్వంపై ఆధారపడి ఉంటుంది. నోట్ల రద్దుతో ఆ నమ్మకం మొదటిసారిగా బీటలు వారింది. అది రూపాయి పతనానికి పునాది వేసింది. వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) ఒక విప్లవాత్మకమైన అడుగు కావాల్సి ఉన్నది. కానీ సరైన సన్నద్ధత లేకుండా, సంక్లిష్టమైన పన్ను విధానాలతో చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఈఎంఈ) రంగాన్ని మోదీ సర్కార్ ఊపిరాడకుండా చేసింది. 28 శాతం గరిష్ట పన్ను స్లాబులు, పదే పదే మారే నిబంధనలు, సాంకేతిక లోపాలతో కూడిన జీఎస్‌టీఎన్ పోర్టల్..ఇవన్నీ వ్యాపారులకు నరకాన్ని చూపించాయి. లక్షల సంఖ్యలో చిన్న చిన్న పరిశ్రమలు మూతపడటంతో ఉత్పత్తి తగ్గింది. రూపాయి బలహీనతకు ప్రధాన శత్రువు వాణిజ్య లోటు. అమ్మేదాని కంటే కొనేది ఎక్కువగా ఉన్నప్పుడు డాలర్లు ఖర్చయిపోతుంటాయి. చమురు, బంగారం, ఎలక్ట్రానిక్స్ కోసం మనం భారీగా విదేశీ మారకద్రవ్యాన్ని చెల్లిస్తున్నాం. మేక్ ఇన్ ఇండియా నినాదాలు బాగా నే ఉన్నాయి. కానీ, క్షేత్రస్థాయిలో తయారీ రంగం వాటా 2014 కంటే మెరుగుపడలేదు సరికదా..ఇంకా కుంచించుకుపోయింది. చైనా వంటి దేశాలతో పోలిస్తే ఎగుమతుల్లో మనం వెనుకబడిపోవడం వల్ల రూపాయికి డిమాండ్ తగ్గి, డాలర్‌కు డిమాండ్ పెరుగుతున్నది. ఫలితంగా రూపాయి పాతాళానికి చేరుతున్నది. ప్రభుత్వం తమ వద్ద ఉన్న విదేశీ మారక నిల్వల గురించి గొప్పగా చెప్పుకుంటుంది. కానీ అందులో అధిక భాగం ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు కాదు, విదేశీ సంస్థాగత పెట్టుబడులు. దీనిని 'హాట్ మనీ' అంటారు. అంటే మార్కెట్‌లో ఏ చిన్న కుదుపు వచ్చినా ఈ పెట్టుబడిదారులు తమ డబ్బు తీసుకుని విదేశాలకు చెక్కేస్తారు. 2022–23 మధ్యకాలంలోనే దాదాపు 116 బిలియన్ డాలర్ల నిల్వలు హరించుకుపోయాయి. రూపాయి పడిపోకుండా కాపాడటానికి ఆర్‌బీఐ డాలర్లను మార్కెట్‌లో అమ్ముకుంటూ వస్తున్నది. 2014లో బీజేపీ పగ్గాలు చేపట్టినప్పుడు కేంద్ర ప్రభుత్వ అప్పు సుమారు రూ.56 లక్షల కోట్లు. నేడు అది ఏకంగా రూ.170 లక్షల కోట్లు దాటిపోయింది. అంటే ప్రతి భారతీయుడి తల మీద సగటున రూ.1.2 లక్షల అప్పు వేలాడుతున్నది. ఈ అప్పులకు వడ్డీలు కట్టడానికే బడ్జెట్‌లో సింహభాగం పోతున్నది. విదేశీ పెట్టుబడిదారుల దృష్టిలో ఒక దేశం అప్పుల్లో కూరుకుపోయి ఉందంటే, ఆ దేశ కరెన్సీకి విలువ తగ్గుతుంది. దేశంలో ఏటా కోటి మందికి పైగా యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, కేంద్రం మాత్రం వారి ఆకలికేకలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగం వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గుతుంది, ఇది ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను తగ్గిస్తుంది. ఆర్థిక వ్యవస్థ మందగించినప్పుడు కరెన్సీ విలువ పెరగడం అసాధ్యం. రిజర్వ్ బ్యాంక్ దేశ ఆర్థిక వ్యవస్థకు వాచ్‌డాగ్ వంటిది. కానీ బీజేపీ హయాంలో దీని స్వాతంత్ర్యం ప్రమాదంలో పడింది. ఉర్జిత్ పటేల్ వంటి మేధావులు మధ్యలోనే రాజీనామా చేయడం దీనికి నిదర్శనం. ఆర్బీఐ వద్ద ఉన్న మిగులు నిధులను ప్రభుత్వం బలవంతంగా తీసుకోవడం, వడ్డీ రేట్ల విషయంలో రాజకీయ జోక్యం చేసుకోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో మన బ్యాంకింగ్ వ్యవస్థ విశ్వసనీయత దెబ్బతిన్నది. భారతదేశం ఆత్మ గ్రామాల్లో ఉన్నది. కానీ ఆ గ్రామాల్లోని రైతులు నేడు అప్పుల ఊబిలో చిక్కుకున్నారు. రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ సర్కార్, వ్యవసాయ చట్టాల పేరుతో వారిని రోడ్డు మీదకు తెచ్చింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలితే, దేశం అంతర్గత బలం పోతుంది. ఆహార ద్రవ్యోల్బణం పెరగడం వల్ల సామాన్యుడు విలవిల్లాడుతుంటే, రూపాయి బలంగా ఉంటుందని ఆశించడం అత్యాశే అవుతుంది. రూపాయి ఎందుకు పడిపోతున్నదని అడిగితే..యుక్రెయిన్ యుద్ధం, అమెరికాలో ఫెడ్ రేట్ల పెంపు అని ప్రభుత్వం చెప్పే సమాధానం కుంటి సాకు మాత్రమే. అవును, అవి కారణాలే కావచ్చు, కానీ మిగిలిన దేశాల కరెన్సీల కంటే రూపాయి వేగంగా పతనమవుతున్నది? ఎందుకంటే మన ఆర్థిక పునాదులు బలహీనంగా ఉన్నాయి. మన ప్రభుత్వం అంతర్గత వ్యవస్థలను సరిచేయకుండా కేవలం విదేశీ కారణాలను ఎండగట్టడం అంటే తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడమే. రూపాయి విలువ పడిపోవడం వల్ల అత్యధికంగా నష్టపోయేది మధ్యతరగతి, పేద వర్గాలే. దిగుమతి చేసుకునే ముడిచమురుకు ఎక్కువ ధర చెల్లించాలంటే పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయి. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విదేశాల్లో చదువుకునే విద్యార్థుల ఫీజులు భారీగా పెరుగుతాయి. బయటి దేశాల నుంచి వచ్చే ప్రాణరక్షక మందుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతాయి. రూపాయి విలువ పతనం కేవలం గణాంకాల సమస్య కాదు, అది దేశ సార్వభౌమాధికారం, ఆర్థిక భద్రతకు సంబంధించిన విషయం. కానీ మోదీ సర్కార్ వాస్తవాలను దాచిపెట్టి, కేవలం ప్రచారంతో కాలం గడుపుతున్నది. నోట్ల రద్దు నుంచి జీఎస్‌టీ వరకు వారు చేసిన ప్రయోగాలు వికటించాయి. అప్పుల భారం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం మన దేశాన్ని పీడిస్తున్నాయి. ఒక దేశం కరెన్సీ ఆ దేశ గౌరవానికి చిహ్నం. ఆ గౌరవం నిలబడాలంటే కేవలం మాటలు సరిపోవు, పారదర్శక పాలన, బలమైన ఆర్థిక సంస్కరణలు అవసరం. కరెన్సీ పడిపోతుంటే దేశం కూడా తిరోగమనంలో పయనిస్తున్నట్టే లెక్క. దీనిని ప్రజలు ప్రశ్నించాలి, నిగ్గదీయాలి. ఎందుకంటే ఇది మన దేశం, ఇది మన రూపాయి, ఇది మన భవిష్యత్తు!

# ఇంటర్ బోర్డు రద్దు.. ఎందుకు? ఎవరి కోసం?




విద్యావిధానం అంటే ఒక వర్గానితో, ఒక సమూహానికో వర్తించే సంక్షేమ పథకం కాదు. విద్య అంటే సమాజంలోని పిల్లలంతా సుశిక్షితులైన మానవ వనరుగా రూపొందించే సుదీర్ఘ ప్రక్రియ. పదేండ్ల పాఠశాల విద్య, రెండేండ్ల ఇంటర్మీడియట్ విద్య, తర్వాత డిగ్రీ/వృత్తి విద్య/విశ్వవిద్యాలయ విద్యతో కూడిన సుదీర్ఘ ప్రక్రియ. విద్యారంగంలో మార్పులు చేసే ముందు ప్రభుత్వం కూలంకషంగా చర్చలు జరపాలి. ఆ చర్చల్లో మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సామాజిక శాస్త్రవేత్తల సూచనలు తీసుకొని, మన సమాజానికి, మన అవసరాలకు అనుగుణంగా మానవవనరులను తయారుచేసే విద్యావిధానాన్ని రూపొందించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఏ చర్చా లేకుండా, ఎలాంటి డిమాండ్ లేకుండా 'లేడికి లేచిందే పరుగు' చందంగా 'రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు ప్రారంభిస్తాం.. పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభిస్తాం.. స్కిల్ యూనివర్సిటీ, క్రీడా విశ్వవిద్యాలయం స్థాపిస్తాం' అనే ప్రచార ఆర్భాటపు ప్రకటనలతో విద్యావిధానం మెరుగు కాదు. ఇటువంటి ప్రకటనల తర్వాత ప్రభుత్వం విద్యా కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ కమిషన్ తన పనులను ప్రారంభించి, సిఫారసులను సమర్పించకుండానే ఇంటర్ విద్యను రద్దు చేసి పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ తరగతులు రద్దవుతాయని ప్రభుత్వం ఇటీవల ఏకపక్షంగా ప్రకటించింది. కానీ అందుకు తగిన ప్రత్యామ్నాయ ప్రణాళిక ఇంకా ప్రకటించలేదు. పాఠశాల విద్యలో ఇంటర్ తరగతులను విలీనం చేస్తే అక్కడ వసతులు ఎలా ఉండాలి? ఇప్పుడున్న జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపాళ్లు, ఇతర బోధనేతర సిబ్బందిని ఏంచేస్తారు? వారి సర్వీసు నిబంధనలు ఎలా ఉండాలి? ప్రైవేట్ విద్యాసంస్థలు ఇంటర్ తరగతులను ఎలా నిర్వహించాలి? లేదా ప్రైవేట్ సంస్థలన్నింటినీ పూర్తిగా రద్దు చేస్తారా? ఇవన్నీ సమాధానాలు లేని ప్రశ్నలుగానే మిగిలిపోయాయి! పాఠశాల విద్యలో ఇంటర్ విద్యను విలీనం చేయటానికి తెలంగాణ విద్యాచట్టాన్ని (1982) సవరించాలి. తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యాచట్టాన్ని (1971) రద్దు చేయాలి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పరీక్షల విభాగం (ఎస్ఎస్‌సీ బోర్డు), ఇంటర్మీడియట్ విద్యామండలి (ఇంటర్ బోర్డు)ను కలిపి ఒకే ఉమ్మడి బోర్డును ఏర్పాటు చేయాలి. ఉమ్మడి బోర్డుకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ బోర్డు (టీజీఎస్ఈబీ)గా నామకరణం చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఫలితంగా జూనియర్ కళాశాలలు పాఠశాల విద్య పరిధిలోకి వస్తాయి. తెలంగాణలో ఏటా 5 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పాసవుతున్నారు. వీరిలో 17 శాతం అంటే దాదాపు లక్షకు పైగా ఇంటర్‌తోనే ఆపేస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కలిపితే 3,325 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో ప్రైవేట్ కాలేజీలు 1,482 కాగా, 436 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, 1,002 గురుకులాలు, 475 కేజీబీవీలు, 190 మాడల్ స్కూళ్లు ప్రభుత్వ రంగంలో ఉన్నాయి. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ నిష్పత్తి 9, 10 తరగతుల్లో 94 శాతంగా ఉండగా, ఇంటర్‌కు వచ్చేసరికి 83 శాతంగా ఉన్నది. పదవ తరగతి పాసైన విద్యార్థుల్లో 16.5 శాతం మాత్రమే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరుతుండగా, 66.5 శాతం మంది ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో చదువుతున్నారు. ఇంకా 17 శాతం విద్యార్థులు డ్రాపవుట్లుగా ఉన్నారు. ఇంటర్ విద్య విలీన ప్రక్రియ ద్వారా విద్యార్థుల డ్రాపవుట్లు తగ్గించాలనే బలమైన కారణంగా ప్రభుత్వం చెప్పుకొస్తున్నది. పాఠశాల విద్య పూర్తిచేసిన విద్యార్థులు పైచదువుల కోసం తమ ప్రాంతం నుంచి సుదూరంగా ఉన్న కళాశాలలకు వెళ్లాల్సి వస్తున్నదని, సరైన రవాణా సౌకర్యాలు లేకపోవటంతోనే విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని అధికారులు వివరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ విద్య అందుబాటులో లేకపోవటంతోనే టెన్త్ తర్వాత బాలికలు చదువు ఆపేస్తున్నారని అంటున్నారు. 12వ తరగతి వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించటం వల్ల డ్రాపవుట్ల సంఖ్య తగ్గుతుందని, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు లాంటి సౌకర్యాలను విద్యార్థులు సమర్థంగా ఉపయోగించవచ్చని ప్రభుత్వం చెప్తున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న గురుకులాలు, మాడల్ స్కూళ్లు, కేజీబీవీల్లో ఇప్పటికే 12వ తరగతి వరకూ బోధన కొనసాగుతున్నది. 55 ఏండ్లుగా ఇంటర్మీడియట్ విద్య కీలక పాత్ర పోషిస్తూ, ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థులను మెరికల్లా తీర్చిదిద్దుతూ వైద్య, ఇంజినీరింగ్ లాంటి వృత్తి విద్యల్లో రాణించేలా చేస్తున్నది. ఇప్పుడు పాఠశాల విద్యతో విలీనం చేయటం ద్వారా ఈ ప్రత్యేకత తొలగిపోతుంది. ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రారంభించి అన్ని సబ్జెక్టులను పెట్టి, ప్రవేశాలు జరిపి, అధ్యాపకుల నియామకాలతో పటిష్టమైన బోధన జరిగేలా చర్యలు తీసుకుని తల్లిదండ్రుల్లో విశ్వాసం పెంపొందించాలి. అప్పుడే డ్రాపవుట్ల సమస్యలను అధిగమించే అవకాశం ఉంటుంది. ఆ బాధ్యతను వదిలి, రెండు, మూడు కార్పొరేట్ సంస్థల ఒత్తిళ్లకు తలొగ్గేలా ఉన్న ఇంటర్మీడియట్ బోర్డు చర్యలను అదుపు చేయకుండా, మొత్తం ఇంటర్ కోర్సునే తొలగిస్తామని అనటం పాలకుల అవివేకమైన చర్య అవుతుంది.

## బిజినెస్

# జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆకాశ్ అంబానీ



భారత వ్యాపార దిగ్గజం ముకేశ్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ ని జియో ప్లాట్‌ఫామ్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమించారు. రిలయన్స్‌కు చెందిన ఈ డిజిటల్ సేవల సంస్థ ఐపీవోకు వెళ్ళనుంది. ఈ నేపథ్యంలో ఆకాశ్ అంబానీని మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించారు. ఏప్రిల్ 9 నుంచి ఈ నియామకం అందుబాటులోకి వచ్చినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఐదేళ్ల కాలంపాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారని మే 7న సమర్పించిన ఫైలింగ్ లో పేర్కొన్నది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీవోకు సన్నద్ధమవుతున్న వేళ ఈ నియామకం చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ఏడాది మే నెలాఖరున లేదా జూన్ నెలలో ఐపీవోకు సంబంధించిన ముసాయిదా పత్రాలను సెబీకి సమర్పించే అవకాశం ఉంది. టెలికం విభాగమైన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ బోర్డులో 2014 అక్టోబర్ నుంచి ఆకాశ్ అంబానీ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022 జూన్ నెలలో ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆకాశ్ అంబానీ నేతృత్వంలో జియో 2016 లోనే కేవలం ఆరు నెలల వ్యవధిలో 10 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సొంతం చేసుకుంది. 2026 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.30 వేల కోట్ల నికర లాభాన్ని రూ.1.46 లక్షల కోట్ల ఆదాయాన్ని నమోదుచేసింది.

## అమెరికా దిగ్గజ సంస్థల్లో లేఆఫ్‌లు..!




**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ 'సిస్కో'.. మరోవిడత ఉద్యోగ కోతలను ప్రకటించింది. ఈ త్రైమాసికంలో దాదాపు 4,000 మందిని తొలగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది ఇది మొత్తం సిబ్బందిలో 5 శాతం కంటే తక్కువని పేర్కొంది. దీర్ఘకాలిక వృద్ధికి సంబంధించిన రంగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నంలో భాగంగానే ఈ మార్పులు ఉన్నాయని సీఈవో చక్ రాబిన్స్ వివరించారు. మరోవైపు.. మూడో త్రైమాసికంలో 12 శాతం వృద్ధితో 15.8 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరినట్లు కంపెనీ వెల్లడించింది. మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని లింక్డిన్ వందల సంఖ్యలో ఉద్యోగాలను తొలగించనుంది. మొత్తం ఉద్యోగుల్లో 5 శాతం అంటే దాదాపు 875 మందిని తొలగిస్తున్నట్లు తెలుస్తోంది. భవిష్యత్ అవసరాల దృష్ట్యా సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు పలు మార్పులు అమలుచేశామని ఈ అమెరికా సంస్థ ప్రతినిధి మీడియాకు వెల్లడించారు. మరోవైపు వాల్‌మార్ట్ 1000 మంది ఉద్యోగులను తొలగించనుంది లేక వేరే విభాగాలకు బదిలీ చేయనుంది. ఈ విషయాన్ని అమెరికాకు చెందిన ప్రముఖ సంస్థ వాల్‌మార్ట్ వెల్లడించింది. గ్లోబల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రొడక్ట్ బృందాలను విలీనం చేయనుంది.

# ఉగాండా గతి మార్చిన భారత్



అది 1972... గడియారపు ముళ్లు వేగంగా తిరుగుతున్నాయి. చేతిలో కేవలం తొంభై రోజుల గడువు. కళ్ల ముందే తాము ఎంతో కష్టపడి నిర్మించుకున్న సామ్రాజ్యాలు కుప్పకూలుతుంటే కట్టుబట్టలతో, కన్నీటి మూటలతో ఒక జాతి పరాయి దేశాల వైపు అడుగులు వేసింది. ఆనాడు ఉగాండా నేల విడిచి వెళ్లిన చాలా మందిలో తీరని వేదన. కానీ, కాలం పగ తీర్చుకోలేదు.. ఆ గాయాన్ని మాన్పేసింది. అర్ధ శతాబ్దం గడిచింది. నాడు బహిష్కరించిన అదే మనుషులు, నేడు ఎర్ర తివాచీ పరిచారు. అప్పుడు అక్కడి నుంచి బయటకు వెళ్లిన వారే, ఇప్పుడు ఆ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారారు. చక్కెర మిల్లులు, స్టీలు పరిశ్రమలు, బ్యాంకింగ్ వ్యవస్థ... ఇలా అన్ని రంగాల్లో భారతీయులు వ్యాపారం సాగిస్తూ దేశ వృద్ధికి తోడ్పడుతున్నారు.

**90 రోజుల గడువు.. తరాల కష్టం బుగ్గిపాలు**

ఆగస్టులో ఉగాండా సైనిక పాలకుడు ఇడి అమీన్ తీసుకున్న నిర్ణయం ప్రపంచాన్ని విస్మయానికి గురిచేసింది. స్థానికులను దోపిడీ చేస్తున్నారనే సాకుతో దాదాపు 80,000 మంది భారత సంతతి ప్రజలను కేవలం 90 రోజుల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దశాబ్దాలుగా నిర్మించుకున్న వ్యాపారాలు, చక్కెర మిల్లులు, బ్యాంకులు, ఆస్తులను వదిలి వారంతా బ్రిటన్, కెనడా, భారత్‌లకు శరణార్థులుగా వెళ్లారు. ఫలితంగా ఉగాండాలో 90 శాతం వ్యాపారాలు మూతపడ్డాయి. సరఫరా గొలుసు కుప్పకూలి దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లింది.

**గణాంకాలు ఇలా..**

1972–75 మధ్య ఉగాండా జీడీపీ 5% మేర పడిపోయింది. 1972లో 740 మిలియన్ షిల్లింగ్‌లుగా ఉన్న ఉత్పత్తి 1979 నాటికి 254 మిలియన్లకు దిగజారింది.

ముసెవెని పిలుపుతో మారిన దశ

1986లో యోవేరి ముసెవెని అధికారం చేపట్టాక పరిస్థితి తలకిందులైంది. అమీన్ నిర్ణయాన్ని చారిత్రక తప్పిదంగా అభివర్ణించిన ఆయన, భారతీయులను తిరిగి రావాల్సిందిగా ఆహ్వానించారు. వారి ఆస్తులను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు. 'మనం పోగొట్టుకున్నది కేవలం వ్యక్తులను కాదు, దేశ ఆర్థిక పునాదులను. భారతీయులు ఉగాండా రక్తంలో భాగం' అని యోవేరి ముసెవెని (అధ్యక్షుడు) అన్నారు.

**ఆర్థిక సామ్రాజ్యాల పునరుద్ధరణ**

తిరిగి వచ్చిన భారతీయులు వ్యాపారాలు చేయడంతోపాటు దేశ భవిష్యత్తును మార్చేశారు. ప్రస్తుతం ఉగాండా జనాభాలో కేవలం 1 శాతం కంటే తక్కువగా ఉన్న భారతీయులు దేశ ఆదాయపు పన్నులో 65 శాతం వాటాను అందిస్తున్నారంటే వారి ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు.

**సుధీర్ రుపారేలియా**

బహిష్కరణ సమయంలో లండన్‌కు పారిపోయి చిన్న ఉద్యోగాలు చేసిన సుధీర్ కేవలం 25,000 డాలర్లతో తిరిగి వచ్చి నేడు ఉగాండాలోనే అత్యంత ధనవంతుడిగా ఎదిగారు. బ్యాంకింగ్, విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో ఆయనది తిరుగులేని ముద్ర.

**మధ్వానీ గ్రూప్**

గుజరాత్ నుంచి వలస వచ్చిన ముల్జీభాయ్ మాధ్వానీ స్థాపించిన ఈ సంస్థ నేడు తూర్పు ఆఫ్రికాలోనే అతిపెద్ద వ్యవసాయ–పారిశ్రామిక సంస్థగా ఎదిగింది. 'కకీరా షుగర్ వర్క్స్' ద్వారా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తూ 70,000 కంటే ఎక్కువ ఉద్యోగాలకు ఈ గ్రూప్ జీవనాధారంగా ఉంది.

**మెహతా, ముక్వానో గ్రూప్స్**

మెహతా గ్రూప్ అధినేత మహేంద్ర మెహతాకు భారత ప్రభుత్వం 'ప్రవాసీ భారతీయ సమ్మాన్' పురస్కారం ఇచ్చి గౌరవించింది. అలాగే ముక్వానో గ్రూప్ సబ్బులు, నూనెలు వంటి నిత్యావసర వస్తువుల ఉత్పత్తిలో ఎ?ంతో ఎదిగింది.

**భారత్ – ఉగాండా సంబంధాలు**

ప్రస్తుతం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1.2 బిలియన్ డాలర్లను దాటింది. ఫార్మా, మౌలిక సదుపాయాలు, ఉక్కు, విద్య వంటి రంగాల్లో భారతీయ సంస్థల పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. చైనా పెట్టుబడులతో పోలిస్తే భారతీయ వ్యాపారవేత్తలు స్థానిక ప్రజలతో మమేకమై పాఠశాలలు, ఆసుపత్రులు నిర్మిస్తూ అక్కడ సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు. అయితే, ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో భారతీయుల ఆర్థిక ఆధిపత్యంపై కొన్ని వర్గాల్లో అసహనం ఉన్నప్పటికీ, ఇండియన్స్ లేని ఉగాండా ఆర్థిక వ్యవస్థను ఊహించడం అసాధ్యమని మెజారిటీ ప్రజల నమ్మకం. ఒకప్పుడు బహిష్కరణకు గురైన ఒక జాతి, అదే దేశానికి ఆర్థిక రక్షకులుగా మారడం అనేది ప్రపంచ చరిత్రలోనే

# మెట్రోలో ప్రయాణించిన ఉబర్ సీఈఓ.. అద్భుతం అంటూ ప్రశంసలు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఉబర్ సీఈఓ దారా ఖోస్రోషాహి ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన దిల్లీ మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో ప్రయాణం అద్భుతంగా ఉందంటూ ఆయన ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ అవుతోంది. మోదీ జాకెట్ ధరించి.. ఒక సాధారణ ప్రయాణికుడిలా ఖోస్రోషాహి మెట్రోలో ప్రయాణించారు. 'లక్షలాది మంది ప్రజలు తమ రోజువారీ విధులకు వెళ్లేందుకు ఈ మెట్రోను ఉపయోగిస్తున్నారు' అని ఆయన అన్నారు. ఉబర్ యాప్ ద్వారా మెట్రో టికెట్ బుక్ చేసుకుని తన ప్రయాణాన్ని పూర్తి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రయాణం ఎంతో సాఫీగా, సమర్థవంతంగా సాగిందన్నారు. సాధారణ ప్రజలకు ఇది అందుబాటు ధరలో ఉందని, నమ్మదగినదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఉబర్ కేవలం కార్ రైడ్‌లకే పరిమితం కాదన్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటో, బస్సులు, మెట్రో వ్యవస్థలతో సహా అన్ని రవాణా మార్గాలను ఒకే ప్లాట్‌ఫామ్ పైకి తీసుకురావడమే తమ కంపెనీ లక్ష్యమన్నారు. భారత్‌లోని ప్రజా రవాణా వ్యవస్థలతో ఉబర్ తన భాగస్వామ్యాన్ని పెంచుకుంటుందన్నారు.

దేశవ్యాప్తంగా తమ యాప్ ద్వారా కోటికి పైగా మెట్రో రైడ్‌లు బుక్ అయ్యాయన్నారు.




# ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా బుమ్రా.. ఒకే సీజన్‌లో ముగ్గురికి పగ్గాలు?

## స్పోర్ట్స్





పంతొమ్మిదో సీజన్‌లో ఘోరమైన ఆటతో టోర్నీ నుంచి నిష్క్రమించిన ముంబై ఇండియన్స్ ఇక పరువు కోసం పోరాడనుంది. పోతూ పోతూ ఇతర జట్ల ప్లే ఆఫ్స్ అవకాశాలను దెబ్బతీయాలనుకుంటోంది. ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు సైతం కెప్టెన్ హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉండడం లేదు. అలానే తాత్కాలిక నాయకుడు సూర్యకుమార్ యాదవ్ సైతం దూరం కానున్నాడు. ఈ నేపథ్యంలో పేసర్ జస్ప్రీత్ బుమ్రా ముంబై సారథిగా వ్యవహరించనున్నాడని సమాచారం. అదే జరిగితే.. ఐపీఎల్ చరిత్రలో ఒకే సీజన్‌లో ముగ్గురు సారథులతో ఆడిన రికార్డు ముంబైకి సొంతమవ్వనుంది. ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ పంతొమ్మిదో సీజన్‌లో ఏదీ కలిసి రాలేదు. జట్టు నిండా స్టార్లు, టీ20 వరల్డ్ కప్ విజేతలు ఉన్నా సరే అనూహ్యంగా లీగ్ దశను దాటలేదు ముంబై. కెప్టెన్ హార్దిక్ పాండ్యా వ్యూహాలు, పేలవ ఫామ్ అందుకు ఓ కారణం కాగా.. మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ వైఫల్యం ముంబైని దెబ్బతీశాయి. దాంతో.. గత రెండు మ్యాచ్‌లకు పాండ్యాను పక్కన పెట్టిన ముంబై సూర్యకు పగ్గాలు అప్పగించినా ఫలితం మారలేదు. ఒకప్పుడు ప్రత్యర్థులను గడగడ వణికించిన ముంబై.. ఈసారి ఎనిమిది ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించడాన్ని యాజమాన్యం, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో మిగిలిన మ్యాచులన్నీ గెలిచి పరువు కాపాడుకోవాలనుకుంటున్న ముంబైని మూడో కెప్టెన్ నడపించడం ఖాయమనిపిస్తోంది. అవును.. గురువారం ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్‌కు పాండ్యా, తాత్కాలిక సారథి సూర్యకుమార్ యాదవ్ ఇద్దరూ అందుబాటులో ఉండడం లేదు. వీరిద్దరు జట్టుతో కలిసి నెట్స్‌లో పాల్గొనకపోవడమే అందుకు కారణం. దాంతో.. ఐదుసార్లు ట్రోఫీ అందించిన రోహిత్ శర్మ ఉన్నప్పటికీ బుమ్రా లేదంటే తిలక్ వర్మలో ఒకరికి పగ్గాలు అప్పగిస్తారని సమాచారం. సీనియరైన బుమ్రాకే యాజమాన్యం, కోచ్ మహేల జయవర్ధనే ఓటేసే అవకాశముంది. ఒకవేళ టాస్‌కు బుమ్రా వస్తే ఒకే సీజన్‌లో ముగ్గురు సారథులతో ఆడిన జట్టుగా ముంబై రికార్డు పట్టేయనుంది. 2013 నుంచి.. ఇప్పటివరకూ అంటే 13 ఏళ్లుగా ఫ్రాంచైజీ కోసం తన చెమటను ధార పోసిన అతిడికే పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించినా ఆశ్చర్యమేమీ లేదు.

**పాండ్యాను అమ్మేస్తారా..!**

ఐపీఎల్‌లో ఆల్‌రౌండర్‌గా రాణించి.. కెప్టెన్‌గా ఎదిగిన హార్దిక్ పాండ్యా భవితవ్యం ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. గుజరాత్ టైటాన్స్‌కు అరంగేట్రంలోనే ట్రోఫీ అందించి.. ఆ తర్వాతి ఎడిషన్‌లో రన్నరప్‌గా నిలిపిన పాండ్యా ముంబై తరఫున అట్టర్‌ఫ్లాప్ అయ్యాడు. రెండు సీజన్లలోనూ అటు సారథిగా, ఇటు ఆటగాడిగా అతడు మెప్పించలేకపోయాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో సమస్యలు సద్దుమణిగి.. అంతా పాండ్యా మాట వింటారు అనే సంకేతాలిచ్చినా ముంబై ఆట మారలేదు. 8 మ్యాచుల్లో 146 పరుగులే చేసిన ఈ ఆల్‌రౌండర్.. బంతితో మరీ ఘోరంగా 4 వికెట్లే తీశాడు. 19వ సీజన్‌లో ముంబైని గెలిపించడంలో విఫలమైన పాండ్యాను ఉద్దేశపూర్వకంగానే పక్కన పెట్టారనే వార్తలు వినిపిస్తున్నాయి. అంతేకాదు అతడిని అమ్మేసేందుకు ముంబై సిద్ధమైందనే కథనాలు వస్తున్నాయి. కానీ, ఈ వార్తలపై ఫ్రాంచైజీ మాత్రం ఇంకా ప్రకటించలేదు. చూస్తుంటే.. పొమ్మనలేక పొగబెట్టినట్టుగా పాండ్యా పరిస్థితి తయారైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రియురాలు మహీకా శర్మతో మైదానంలో నానా రచ్చ చేయడం కూడా పాండ్యాపై విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే.

## బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు!.. స్పందించిన కమిన్స్




తనపై వస్తున్న వదంతులపై ఆస్ట్రేలియా టెస్టు, వన్డే కెప్టెన్ ప్యాట్ కమిన్స్ స్పందించాడు. తన గురించి రాస్తున్న దాంట్లో ఏమాత్రం నిజం లేదంటూ కొట్టిపారేశాడు. ఆసీస్ టెస్టు, వన్డే సారథిగా కమిన్స్‌కు గొప్ప రికార్డు ఉంది. మిచెల్ స్టార్క్‌తో పాటు పేస్ దళంలో బౌలర్‌గానూ కమిన్స్ కీలకం. అయితే, కమిన్స్‌తో పాటు మరికొందరు సీనియర్ క్రికెటర్లు క్రికెట్ ఆస్ట్రేలియాను ను బెదిరిస్తున్నారంటూ 'ది ఏజ్' కథనం పేర్కొంది. తమ జీతాలు పెంచకపోతే దేశీ టీ20 లీగ్ బిగ్‌బాష్ లీగ్ (దీదీూ)ను బహిష్కరిస్తామని వాళ్లు బ్లాక్‌మెయల్ చేశారన్నది ఆ కథనం సారాంశం.

**దాదాపు రూ. 7 కోట్లు**

2027–28 సీజన్‌కు గానూ.. ఒకవేళ తాము కోరినట్లు 1 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 7 కోట్లు) చెల్లించకపోతే.. ఈ సీజన్‌లో ఆడేది లేదని ఆటగాళ్లు తేల్చిచెప్పినట్లు సదరు కథనం పేర్కొంది. బీబీఎల్‌ను వదిలి సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో ఆడేందుకు వెళ్తామని హెచ్చరించినట్లు తెలిపింది.


**నువ్వు రాసినదంతా కల్పితం**

ఇందుకు సంబంధించిన వార్తను ఓ నెటిజన్ 'ఎక్స్'లో షేర్ చేయగా.. ప్యాట్ కమిన్స్ ఘాటుగా స్పందించాడు. "ది హండ్రెడ్ లీగ్‌లో నాకు ఆఫర్ వచ్చినట్లు.. సౌతాఫ్రికా టీ20 లీగ్ నిరభ్యంతర పత్రం విషయంలో నేనేదో డిమాండ్ చేసినట్లు.. నా గురించి నువ్వు రాసినదంతా కల్పితం మాత్రమే" అని కమిన్స్ బదులిచ్చాడు. కాగా వెన్నునొప్పి కారణంగా ఇంగ్లండ్‌తో ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్‌లో ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన కమిన్స్.. ఆ తర్వాత ఆటకు దూరమయ్యాడు. దాదాపు నాలుగు నెలల పాటు విశ్రాంతి తీసుకున్న ఈ పేస్ బౌలర్.. ప్రస్తుతం సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ విధులతో బిజీగా ఉన్నాడు. అయితే, ఐపీఎల్–2026లో సన్‌రైజర్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరమైన కమిన్స్... ఇటీవలే తిరిగి వచ్చి జట్టును విజయపథంలో తీసుకువెళ్తున్నాడు. ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ ఇప్పటికి 12 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఏడు గెలిచింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న కమిన్స్ బృందం ప్లే ఆఫ్స్ బెర్తు లక్ష్యంగా ముందుకు సాగుతోంది.



## పెద్ది’ పవర్ ప్లే టూర్ షురూ.. 8 రోజుల్లో 7 నగరాలు, భారీ వేడుకలకి పక్కా స్కెచ్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు సాన తెరకెక్కిస్తున్న ‘పెద్ది’ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు విడుదలైన రెండు గ్లింప్స్, రెండు పాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచేశాయి. ముఖ్యంగా ఈ సినిమాలో రామ్ చరణ్ కుస్తీతో పాటు క్రికెట్ ఆడే పాత్రలో కనిపించనున్నారని ఇప్పటికే విడుదలైన విజువల్స్ స్పష్టం చేశాయి. మాస్, ఎమోషన్, స్పోర్ట్స్ అంశాల కలయికగా రూపొందుతున్న ఈ చిత్రంపై రోజురోజుకీ హైప్ పెరుగుతోంది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేశారు. ఓ అభిమాని “పెద్ది ప్రమోషన్స్ ఎక్కడ?” అంటూ లేఖ రాయగా, దానికి స్పందించిన చిత్రబృందం ‘పవర్ ప్లే టూర్’ పేరుతో ప్రత్యేక ప్రమోషనల్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో ఏ తేదీన ఏ నగరంలో ఈవెంట్ జరుగుతుందో ప్రకటించారు. మే 18న ముంబైలో భారీ వేడుక నిర్వహించి ‘పెద్ది’ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దేశవ్యాప్తంగా మీడియా దృష్టిని ఆకర్షించేలా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ తర్వాత మే 22న ఉప్పల్ స్టేడియంలో భారీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ వేడుకలో ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్‌తో ప్రత్యేక సంగీత కచేరీ నిర్వహించబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. మే 23న భోపాల్‌లో ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమం ఉండనుండగా, మే 24న బెంగళూరులో మరో భారీ ఈవెంట్ జరగనుంది. అనంతరం మే 28న ఢిల్లీలో, మే 30న చెన్నైలో ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇక జూన్ 1న విజయనగరంలో అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. సినిమా కథ విజయనగరం నేపథ్యంతో సాగనున్న నేపథ్యంలో అక్కడి ఈవెంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. చివరగా జూన్ 2న హైదరాబాద్‌లో భారీ ప్రీ రిలీజ్ వేడుకను అభిమానుల మధ్య నిర్వహించనున్నారు. మొత్తంగా కేవలం 8 రోజుల్లో 7 నగరాల్లో ‘పెద్ది’ ప్రమోషన్స్ ప్లాన్ చేయడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. “ఇదే అసలైన పాన్ ఇండియా ప్రమోషన్” అంటూ రామ్ చరణ్ అభిమానులు సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ట్రైలర్ విడుదలతో ‘పెద్ది’ ఫీవర్ మరింత పెరగనుందని, విడుదలకు ముందే సినిమా దేశవ్యాప్తంగా భారీ హైప్ సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



## రష్మిక కష్టాలు .. కాళ్లకు టేప్ వేసుకొని మరి..!

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆమె నటిస్తున్న యాక్షన్ డ్రామా ‘మైసా’పై ఇప్పటికే సినీ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన కేరళ షెడ్యూల్ పూర్తి చేసిన రష్మిక.. అక్కడి అనుభవాలను సోషల్ మీడియాలో అభిమానులతో పంచుకోవడంతో అవి వైరల్‌గా మారాయి. కొచ్చిలో జరిగిన షూటింగ్ గురించి రష్మిక చేసిన పోస్టులు ఇప్పుడు నెటింట చర్చనీయాంశంగా మారాయి. ప్రకృతి అందాలు, అడవులు, జలపాతాలు, ఎత్తైన కొండలు, వర్షాల మధ్య సాగిన షూటింగ్ తనకు జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని ఆమె వెల్లడించారు. ప్రత్యేకంగా ఎత్తైన ప్రదేశాలంటే తనకు భయం ఉన్నప్పటికీ.. ‘మైసా’ సినిమాలో యాక్షన్ సన్నివేశాల కోసం ఆ భయాన్ని ఎదుర్కొంటూ స్పెషల్ ట్రైనింగ్ తీసుకున్నానని రష్మిక తెలిపారు. షూటింగ్ సమయంలో అడవుల్లో ట్రెక్కింగ్, ఔట్‌డోర్ యాక్షన్ ఎపిసోడ్స్, భారీ వర్షాల మధ్య చిత్రీకరణ చాలా కష్టంగా సాగిందని చెప్పారు. ఈ షెడ్యూల్‌లో యాక్షన్ సీన్ల కోసం శారీరకంగా చాలానే శ్రమపడాల్సి వచ్చిందని రష్మిక వెల్లడించారు. మోకాళ్లు, కాళ్లకు టేపింగ్ వేసుకుని కూడా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొన్నానని తెలిపారు. తనతో పనిచేస్తున్న యూనిట్ సభ్యులు కూడా జాగ్రత్తగా ఉండాలని తరచూ చెప్పేదాన్నని గుర్తు చేసుకున్నారు. అయితే ఈ కష్టాల మధ్య కేరళలో ఫేమస్ అయిన ‘పాళమ్ పూరీ’ని మాత్రం బాగా ఎంజాయ్ చేశానంటూ సరదాగా చెప్పడం అభిమానులను ఆకట్టుకుంటోంది. అలాగే బాల్కనీలో నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్న కొన్ని ఫొటోలను కూడా రష్మిక ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆ ఫొటోల్లో ఆమె చాలా నేచురల్‌గా కనిపించడంతో అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక ‘మైసా’ సినిమా విషయానికి వస్తే.. దర్శకుడు రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో రష్మిక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా హై ఆక్టేన్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా కోసం రష్మిక ఇప్పటికే థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్‌లో ప్రత్యేక యాక్షన్ ట్రైనింగ్ కూడా తీసుకున్నట్లు తెలిసింది. తాజాగా కేరళలో జరిగిన షెడ్యూల్‌లో కీలకమైన స్టంట్స్‌ను చిత్రీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ పూర్తైన సందర్భంగా యూనిట్ సభ్యులతో కలిసి తీసుకున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన రష్మిక.. “ఇంత కష్టపడి పనిచేసిన నా టీమ్‌కు థ్యాంక్యూ.. త్వరలో మళ్లీ సెట్స్‌లో కలుద్దాం” అంటూ ఎమోషనల్‌గా స్పందించారు.

## హీరో ఇష్యూ మానసికంగా నన్ను ఇబ్బంది పెట్టింది.. చాలా బాధ పడ్డాను..



నిత్యా మీనన్ కు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషలలో దాదాపు 50కి పైగా సినిమాల్లో నటించి తనదైన ముద్ర వేశారు. 2011లో వచ్చిన ‘అలా మొదలైంది’ సినిమాతో టాలీవుడ్‌లోకి అరంగేట్రం చేసి మొదటి చిత్రంతోనే బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నారు. ఆ తర్వాత ‘ఇష్క్’, ‘గుండెజారి గల్లంతయ్యిందే’, ‘మళ్లీ మళ్లీ ఇది రాని రోజు’, ‘సన్నాఫ్ సత్యమూర్తి’, ‘జనతా గ్యారేజ్’ ‘భీమ్లా నాయక్’ వంటి సినిమాలతో సూపర్ హిట్ అందుకుంది. ప్రస్తుతం తమిళం, మలయాళంలో బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో నిత్యా మీనన్ మాట్లాడుతూ ఓ హీరో ఇష్యూ కారణంగా తాను చాలా బాధపడ్డానని అన్నారు. నిత్యా మీనన్ కెరీర్ ఆరంభంలో ఒక జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ “ప్రభాస్ ఎవరు?” అని అడగడం అప్పట్లో పెద్ద చర్చకు దారితీసింది. ఈ విషయంపై ఆమె క్లారిటీ ఇస్తూ, ఆ సమయంలో తాను చాలా అమాయకంగా ఉండేదాన్నని, కేవలం ఆ ఒక్క మాటను పట్టుకుని తనను చాలా ఇబ్బంది పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన నిజాయితీని, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది ఆ విషయాన్ని పెద్దది చేశారని ఆమె పేర్కొన్నారు. ఆ సంఘటన తర్వాతే అందరి దగ్గర నిజాయితీగా ఉండకూడదని, కొన్నిసార్లు ‘డిప్లొమాటిక్’గా వ్యవహరించడం అవసరమని తాను నేర్చుకున్నానని నిత్య చెప్పారు. “ప్రతి ఒక్కరూ నా నిజాయితీకి అర్హులు కారు” అని ఆ ఇష్యూ ద్వారా తనకు అర్థమైందని, ఆ తర్వాతే తాను లోకజ్ఞానాన్ని పెంచుకున్నానని వివరించారు. ప్రభాస్ ఇష్యూ కారణంగా తాను మానసికంగా ఇబ్బంది పడ్డానని అన్నారు. అలాగే తన గురించి వచ్చిన ట్రోల్స్ పై స్పందిస్తూ.. దాదాపు రెండు సంవత్సరాల పాటు సినిమాలకు దూరంగా ఉండి, తనను తాను తెలుసుకోవడానికి ప్రయత్నించానని, ఆ సమయంలో కొన్ని ఫేక్ ఫోటోలు సృష్టించి తనను మానసికంగా కృంగదీసే ప్రయత్నం చేశారని ఆమె తెలిపారు. కొన్ని ఘటనలు తన జీవితంలో ఒక పెద్ద పాఠం నేర్పిందని, అప్పటి నుండి తాను మనుషులను అంచనా వేయడంలో చాలా మారానని నిత్యా మీనన్ ఈ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

## విరోష్ జంట.. సోషల్ మీడియాలో సరికొత్త రికార్డ్



ఈ ఏడాది పెళ్లిబంధంలోకి అడుగుపెట్టిన జంట విజయ్– రష్మిక. కొన్నేళ్లుగా డేటింగ్ ఉన్న వీరిద్దరు ఉదయ్‌పూర్ వేదికగా ఒక్కటయ్యారు. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో పెళ్లిబంధంలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత హైదరాబాద్‌లో టాలీవుడ్ సినీ ప్రముఖుల కోసం గ్రాండ్ రిసెప్షన్ ఈవెంట్ నిర్వహించారు. అయితే విరోష్ జంటగా క్రేజ్ తెచ్చుకున్న వీరిద్దరు ఓ యాడ్ ప్రమోట్ చేశారు. ప్రముఖ ఎయిర్ బీఎన్ బీ కపుల్ యాడ్‌లో పాల్గొన్నారు. దీనికి ఏకంగా 9.1 మిలియన్ లైక్స్ వచ్చాయి. దీంతో ఇన్‌స్టాలో మరో గ్లోబల్ రికార్డ్ క్రియేట్ జంటగా విరోష్ జోడీ నిలిచింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక యాడ్‌కు వరల్డ్ వైడ్‌గా వచ్చిన రెండో అత్యధిక లైక్స్ ఇవే కావడం విశేషం. దీంతో విజయ్– రష్మిక ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం వీరిద్దరు జంటగా రణబాలిలో కనిపించనున్నారు.

మొదటి ప్లేస్ కూడా వీరిదే..

ఈ జాబితాలో మొదటి స్థానం రికార్డ్ సైతం వీరిదే కావడం గమనార్హం. గతంలో వీరిద్దరూ కలిసి చేసిన మాన్యవార్ అనే వెడ్డింగ్ యాడ్ 11.5 మిలియన్లకు పైగా లైక్స్ సాధించి అగ్రస్థానంలో నిలిచింది. దీనికి తోడు 104 మిలియన్ల వ్యూస్ రావడం విశేషం. ప్రముఖ దిగ్గజాలు మెస్సీ, క్రిస్టియానో రొనాల్డో వంటి గ్లోబల్ ఐకాన్స్ కలిసి చేసిన ఇంటర్నేషనల్ బ్రాండ్ యాడ్స్‌కు మించిన ఆదరణ విరోష్ జంటకు అందరినీ షాకింగ్‌కు గురి చేస్తోంది.

## నాగబాబు మేము‘కాప్’లం ట్రైలర్ వచ్చేసింది



జీ5 ఎప్పటికప్పుడు వైవిధ్యమైన కంటెంట్‌తో ప్రేక్షకులను మెప్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మరో డిఫరెంట్ వెబ్ సిరీస్‌తో ఆడియెన్స్‌ను అలరించటానికి సిద్ధమైంది. అదే “మేము‘కాప్’లం”. కొన్నాళ్ల నుంచి ఈ సిరీస్ టైటిల్ దగ్గర నుంచి ప్రతీ విషయంలోనూ క్యూరియాసిటీని పెంచుతోంది. మే 22 నుంచి ఈ సిరీస్ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్‌పై మరింత ఆసక్తిని పెంచేలా “మేము‘కాప్’లం” ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే.. మహదేవపట్నం అనే ప్రాంతంలో కథ మొదలవుతుంది. అయ్యగారు వారసుడొచ్చాడండోయ్.. అని పాలేరు అని అరిచి మరి చెబుతాడు. అప్పుడు గజపతిరాజు పాత్రలో నటించిన నాగబాబు ఆనందపడతాడు. సలార్‌రాజు తన వారసుడు అని ప్రకటిస్తాడు. అయితే అనుకోకుండా ఆ సలార్ రాజు కనిపించకుండా పోతాడు. దీంతో ఊరంతా గందరగోళంలో పడుతుంది. ఇంతకీ సలార్ రాజు ఎవరో కాదు.. కోళ్ల పందెల్లో పాల్గొనాల్సిన కోడిపుంజు. దీన్ని వెతకటానికి ఇద్దరు పోలీసులు(గెటప్ శీను, రవితేజ నన్నిమల) ఊళ్లోకి వస్తారు. సలార్ రాజు కనిపించకపోవటం వల్ల..ఎవరికి లాభం అనే కోణంలో పోలీసులు అన్వేషిస్తుంటారు. అయితే వారికి ఊళ్లో మరో సమస్య కనిపిస్తుంది. దీంతో వాళ్లు కొత్త సమస్య నుంచి ఊరిని బయటపడేయటానికి ప్రయత్నిస్తారు. ఇంతకీ మహదేవపట్నంలోని ప్రధాన సమస్య ఏంటి? పోలీసులు దాన్ని ఎలా పరిష్కరిస్తారు. అసలు ఇంతకీ సలార్ రాజు దొరికాడా? లేదా? అనే విషయాలు తెలియాలంటే మే 22న జీ5లో స్ట్రీమింగ్ కానున్న “మేము‘కాప్’లం” వెబ్ సిరీస్ చూడాల్సిందేనంటున్నారు మేకర్స్.

నాగబాబు ప్రధాన పాత్రలో నటించిన “మేము ‘కాప్’లం” సిరీస్‌ను రా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై బి.వి.ఎస్. రవి, కౌముది కె నేమాని నిర్మాతలుగా ప్రదీప్ మద్దాలి క్రియేటివ్‌తో కలిసి రూపొందింది. ‘వికటకవి’ డైరెక్టర్ ప్రదీప్ మద్దాలి దర్శకత్వం వహిస్తున్నారు. శోభన్ చిట్టిప్రోలు కథను అందించారు. గెటప్ శ్రీను, రవితేజ నన్నిమల కీలక పాత్రల్లో నటించారు. కామెడీ, మిస్టరీ కలయికగా అందరినీ ఆకట్టుకునే కథాంశంతో..గ్రామీణ నేపథ్యంలో, అక్కడి రోజువారీ జీవితం, స్థానిక రాజకీయాలు, ఊహించని గందరగోళం..ఇలా అన్నీ కలగలిపిన ఆసక్తికరమైన కథతో ఈ సిరీస్ తెరకెక్కింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967